ఓదెల మల్లన్న ఆలయంలో

# విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు




6లో..

కరీంనగర్ వార్త

గురువారం 9, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు

# విద్యుత్.. కోతలు



ఆగమాగవుతున్న అన్నదాతలు

చేతులెత్తేస్తున్న క్షేత్రస్థాయి విద్యుత్ శాఖ అధికారులు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు పెడుతుండడంతో వ్యవసాయ రైతాంగం ఆగమాగమవుతుంది. విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జనవరి 1, 2018 నుండి వ్యవసాయ రైతాంగానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాటి నుండి వ్యవసాయ రైతాంగానికి విద్యుత్ సరఫరా అందుతుంది. కాగా ఇటీవల వ్యవసాయ రైతాంగానికి అరకొరగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అప్రకటిత కోతలు విధిస్తుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

16 లో..





హర్షం వ్యక్తం చేసిన కొండగట్టు భక్తులు

సిఎం చిత్రపటానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

నిధులు మంజూరు చేసిన కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటా

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

2 లో..

వార్త ఎఫెక్ట్

కొండగట్టు అంజన్న ఆలయంకు 100 కోట్లు

# నిధుల జీవో విడుదల

**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్ట శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం అభివృద్ధికి ఎట్టకేలకు సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 100 కోట్ల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవోను విడుదల చేసింది.

నిరుద్యోగ యువతకు వొల్వో డంప్ ట్రక్ ఆపరేటర్

# శిక్షణ ప్రారంభం



7లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త :** సిఎస్ఆర్‌లో భాగంగా నిరుద్యోగ యువతకు ఓపెన్ కాస్ట్‌ల్లో నడిచే భారీ యంత్రాలైన వొల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో బుధవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.

ఆయిల్ పామ్ సాగుతో

# అధిక లాభాలు



16లో..

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు గడించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి రైతులకు సూచించారు.

రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు

# త్వరగా చేపట్టాలి

8లో..

- జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.



# రెండుపడకల గదుల ఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:** జిల్లాలో జరుగుతున్న రెండుపడకల గదుల ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని మున్సిపల్ పరిధిలో రామచంద్రాపురంలో నిర్మాణమవుతున్న రెండుపడకల గదుల ఇండ్లను పరిశీలించి సౌకర్యాల ఏర్పాట్లను అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పనులల్లో జాప్యం జరుగకూడదని అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పూర్తిచేయాలని ఈనెల 10లోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, సంబందిత నివేదిక పూర్తి వివరాలతో మున్సిపాలిటీ, తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేయాలన్నారు. రహదారుల నిర్మాణాన్ని వెగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు తనేశ్వర్, రాజేందర్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు నాగభవాని, హౌసింగ్ డిఈ సదానందం తదితరులు ఉన్నారు.

**మెడికల్ కళాశాల భవనాల పనులు పూర్తిచేయాలి...**

జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాల భవనాల పనులను త్వరితగతిన పూర్తిచేసి ద్వితీయ సంవత్సరానికి అందుబాటులోకి తెవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కళాశాల భవనాల నిర్మాణ పనులు అవగాహనతో చెపట్టాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించెవిధంగా ఉన్నత అధికారులను సంప్రదించి అవసరమైతే అదనంగా ప్రతిపాదనలు పంపించాలని అన్ని వసతులు ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వైద్య విద్యార్థుల వసతి గృహా నిర్మాణ పనులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తనేశ్వర్, రాజేందర్, ఉమామహేష్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తహాశీల్దారు నాగభవాని తదితరులు ఉన్నారు.

**మర్చ్యూరి గదుల నిర్మాణ పనుల పరిశీలన...**

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనక నిర్మిస్తున్న మార్చ్యూరి గది నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె.శశాంక సంబందిత అధికారులతో సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఉమామహేష్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు శ్రీనివాస్, వెంకట్రాములు, విజయ, లలిత, వైదేహి, వెంకట్ ఉన్నారు.

# బడి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ గోపి

### మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్

**నల్లబెల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను పాఠశాలల్లో త్వరిగతిన నాణ్యతతో కూడిన పనులతో పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ బీ.గోపి





పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో జరుగుతున్నా మన ఊరు మనబడి పనులను ఆయన బుదవారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా మండలంలోని కన్నారావుపేటలో రైతు సమస్యలను క్షున్నంగా విన్న ఆయన తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేపట్టి కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి మొత్తంగా బుదవారం కలెక్టర్ గోపి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని జరిగిన అభివృద్ధి పనులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని వారితో చిన్ననాటి తన పాఠశాల చదువులను విద్యార్థులతో ఆనందంగా విషయాలను పంచుకున్నారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులతో పాటు గుత్తేదారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం పాఠశాలకు సంబందించిన సౌకర్యాలపై సంబందిత అధికారులకు తగు సూచనలు చేయడంతో పాటు జరిగిన పనులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేసి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అనుభవం అంకితం భావం అర్హత కలిగిన ఉపాధ్యాయులచే బోధనలు జరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయడం మనందరి బాధ్యతని ఆయన సూచించారు. వీరి వెంట అడీషనల్ కలెక్టర్ శ్రీవత్స కోట, ఇంచార్జి ఆర్డీవో మహేందర్, తమసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, ఐటిడిఎ అధికారులు స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటి చైర్మన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యం, గాలిలో దీపం

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గల ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాల వద్ద రోగులు వైద్య అధికారుల కోసం పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం వద్ద సోమవారం ఉదయం 11:25 గంటల సమయం అయినప్పటికీ వైద్య కేంద్రంలో వైధ్యాధికారితో పాటు కనీసం వైద్య సిబ్బంది కూడా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**సమయపాలన పాటించని వైద్యాధికారులు, సిబ్బంది**

ఏజెన్సీ ప్రాంతంలో ఆరోగ్య ఉపకేంద్రంలో 11 గంటలు కావస్తున్నా వైద్య సిబ్బంది ఒకరు కూడా విధులకు హాజరు కాలేదంటే ఏజెన్సీలో ఉన్న మారుమూల ప్రాంతంలో వైద్య కేంద్రాల పరిస్థితి ఎలా ఉంటుందో వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. వైద్య అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడం వల్ల గ్రామాలలో రోగులు పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారు. చేసేదిలేక తప్పనిసరి పరిస్థితుల వలన ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా విధుల నిర్వహణ ఉందని, పలు సందర్భాల్లో ప్రజలు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేస్తున్నప్పటికి వైద్యాధికారులు, సిబ్బందిలో మార్పు రావడంలో లేదని చెప్పవచ్చు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం**




ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వైద్య పరిస్థితులు మెరుగు పడాలంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కంతనపల్లి ప్రాంత ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వైద్య ఉన్నత అధికారుల పర్యవేక్షణతో జిల్లాలో వైద్యాధికారి అందుబాటులో ఉన్నప్పటికీ వైద్య అధికారుల తీరు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని, పర్యవేక్షణ లోపించిందని చెప్పవచ్చు. నీకానికి ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగానే మిగిల్చిందని చెప్పవచ్చు.

**జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పీవో సార్లూ దృష్టి పెట్టాలి**

జిల్లాలో మెరుగైన వైద్య సేవలు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రజా వైద్య విధానంపై కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కంతనపల్లి ప్రజలు కోరుతున్నారు. వైద్య అధికారులు పనితీరులో మార్పు తీసుకువచ్చేలా కలెక్టర్ ప్రతిఘటన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### కొండగట్టు అంజన్న ఆలయంకు 100 కోట్లు

# నిధుల జీవో విడుదల

మొదటి పేజీ తరువాయి...




రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో కొండగట్టు అంజన్న అంశం ప్రస్తావనకు రాలేదని అంజన్న ఆలయ అభివృద్ధికి సిఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మంగళవారం వార్త దినపత్రికలో " కొండగట్టు అంజన్నను మరిచారా....?? అనే శీర్షిక వచ్చిన కథనానికి భారీ స్పందన లభించింది. వార్త ప్రచురించిన కథనంకు ఇటు బిఆర్ఎస్ నాయకులతో పాటు కాంగ్రెస్, బిజెపి నాయకుల నుండి కూడా అంజన్న ఆలయానికి నిధులను మంజూరు చేయాలని పెద్ద ఎత్తున ప్రభుత్వం దృష్టికి వెళ్ళడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఆగ మేఘాల మీద కొండగట్టు ఆలయ అభివృద్ధికి సిఎం కేసీఆర్ జగిత్యాల సభలో ప్రకటించిన విధంగా రూ. 100 కోట్లను కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేశారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఈ నిధులను సమకూర్చేందుకు గాను జీవో జారీ అయింది. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళిక శాఖ నుండి 7 ఫిబ్రవరి 2023 ద్వారా జీవో జారీ చేశారు. సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీ దృష్ట్యా సిఎం కార్యాలయం ద్వారా వచ్చిన ఆదేశాల మేరకు జీవో 49 ద్వారా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ 2022 - 23 లో 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు జీవోలో పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ నిధుల ద్వారా ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయంలో అత్యవసరంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులను నివేదికను తయారు చేసి అందుకు గాను సదరు నిధులను వినియోగించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణా రావు ఉత్తర్వులను జారీ చేశారు. కాగా ఎన్నో ఏండ్లుగా అభివృద్ధి నోచుకోక భక్తులు అష్టకష్టాలు పడుతుండగా గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన కొండగట్టు అంజన్న భక్తులకు ఈ 100 కోట్లు నిధుల ద్వారా రానున్న రోజుల్లో ఆలయంలో చేపట్టి వివిధ అభివృద్ధి పనుల వల్ల కలిగిన సౌకర్యాలతో భక్తుల అవస్థలు తీరనున్నాయి. అంతేకాకుండా కొండగట్టు అంజన్న ఆలయంకు మహర్థశ వచ్చిందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సిఎం స్వయంగా కొండగట్టు అంజన్న ఆలయాన్ని అపురూరంగా తీర్థిదిద్దుతానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు భక్తులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**కేసీఆర్ రాకతోనే పనులు ప్రారంభం.....?**

కాగా కొండగట్టులో 100 కోట్లతో చేపట్టవలసిన అభివృద్ధి పనులు నివేదికలు పూర్తికాగానే వాటి పనుల ప్రారంభానికి సిఎం కేసీఆర్ స్వయానా వచ్చి ప్రారంభిస్తారని కూడా ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా కొండగట్టును అపురూపంగా తీర్చిదిద్ధేందుకు ఆగమశాస్త్ర స్థపతిలను పంపించి తానే కొండగట్టుకు వస్తానని కూడా జగిత్యాల సభలో పేర్కొనడంతో 100 కోట్ల పనుల ప్రారంభానికి సిఎం వస్తారని భావిస్తున్నారు.

**కేసీఆర్ కి జీవితాంతం రుణపడి ఉంటా : చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**



సిఎం కేసీఆర్ కొండగట్టుకు 100 కోట్ల నిధులను మంజూరు చేయడం ఇందుకు సంబంధించిన జీవో విడుదల కావడం చాలా ఆనందంగా ఉందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామి నేరవేర్చడం తమ అదృష్టమని ఆయనకు చిరకాలం రుణపడి ఉంటానని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు కి కృషి చేసినందుకు గాను సిఎంతో పాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కవి, ఎంపి సంతోష్ కుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వాలు ఆలయాలను నిర్లక్ష్యం చేశాయని సిఎం కేసీఆర్ ఆధ్వర్యలో ఆలయాల పునరుద్ధరణ అభివృద్ధి ఎంతో జరుగుతుందని యాదాద్రి, వేములవాడ తో పాటు కొండగట్టు కూడా అదే విధంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంపి బండి సంజయ్ ఒక్క రూపాయి కూడా నిధులు తేలేదని, తాను నియోజకవర్గంలో కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**కేసీఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు....**




కొండగట్టు ఆలయ అభివృద్ధికి సిఎం 100 కోట్లు హామీ నెరవేరుస్తూ జీవోను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కొండగట్టు దిగువ స్టేజీ వద్ద భారత్ రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు,గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహణ గురించి సమావేశం నిర్వహించగా జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారతదేశాన్ని ఏకం చేసేందుకు గాను చేపట్టినటువంటి భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు



4006 కిలోమీటర్లు పూర్తి చేసినటువంటి పాదయాత్రకు సంఘీభావంగా తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపుమేరకు బిఆర్ఎస్,బిజెపి పార్టీల ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకువెళ్లేందుకు నేడు గురువారం రోజున హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం గొల్లపల్లి నల్లగుట్ట నుండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు, జగిత్యాల డిసిసి ప్రెసి డెంట్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో హాత్ సే హాత్ జోడో అభి యాన్ యాత్ర కార్యక్రమాన్ని నేడు ఉదయం 8.30 గంటలకు ప్రారంభించి, గడప గడపకు పాద యాత్ర కార్యక్రమం చేయాలన్నారు. కావున మండలం లోని నాయకులు, కార్యకర్తలు అందరూ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నిశాంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్‌లు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, రేవెల్ల సత్యనారాయణ, పురంశెట్టి వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మణ్,కాంగ్రెస్ సీనియర్ నాయ కులు తాండ్ర సురేందర్,బీమా సంతోష్, మండల యూత్ అధ్యక్షులు ఒరుగుంటి తిరుపతి,చిర్ర దిలీప్,చెవులమద్ది గంగాధర్, రమేష్, టౌన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుకు ఆధార్ కార్డు లింక్‌కు సహకరించాలి

*రామగిరి, ప్రభాతవార్త.*



మండలంలోని అన్ని రాజకీయ నాయకులు ఓటరు కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానంకు సహకరించాలని తహశీల్దార్ వల్ల రాంమోహన్ అన్నారు. బుధవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ ఓటరు లిస్ట్‌లో పేర్లు ఉన్న వారికి ఆధార్ కార్డును అనుసంధానం చేయుట గురించి మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు తమవంతుగా సహకారాన్ని అందించాలని అన్నారు. అదేవిధంగా ఓటరు కార్డు కలిగిన ప్రజలందరూ ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ సంబంధిత బిఎల్ఓలకు అందజేసి అప్‌డేట్ చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి చిందం మహేష్, గిర్దవార్లు రాజబాబు, సతీష్‌కుమార్, వివిధ పార్టీల నాయకులు శంకేసి రవీందర్, ముల్లూరి శ్రీనివాస్, జనగామ రవి కుమార్, ఇజ్జగిరి రాజు తదితరులున్నారు.

## ఓదెలలో కేసీఆర్ కప్ తొలి మ్యాచ్ ప్రారంభించిన ఎస్ఐ ఎంపిపి

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలో కేసీఆర్ కప్ క్రికెట్ తొలి మ్యాచ్ నాంసానిపల్లి వర్సెస్ బయమ్మపల్లి మ్యాచ్‌లను పొత్కపల్లి ఎస్ఐ ఏ. మహేందర్ యాదవ్ ఎంపిపి కునారపు రేణుక దేవి లు టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ.... ఈ క్రీడల వలన క్రీడాకారులు శారీరక, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతుందని క్రీడాకారులు వారి ప్రతిభను కనబరిచి వారి నైపుణ్యతను పెంపొందించుకోవచ్చునని వారన్నారు. ఈ మ్యాచ్‌లో నాంసానిపల్లి జట్టు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, పోతుగంటి రాజు, ప్రమోద్ , అనిల్, రాకేష్, కుమారస్వామి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రాన్స్‌ఫర్స్ కోసం

## దరఖాస్తు చేసుకోండి

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జిల్లాలో పని చేస్తున్న మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ట్రాన్స్ ఫర్స్ కోసం ఈ నెల 12 నుంచి 14 వరకు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఆదేశాలు జారీ అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు న్యూ లోకల్ క్యాడర్ ద్వారా ఇతర జిల్లాల నుంచి పెద్దపల్లి జిల్లాకు బదిలీ కాబడ్డ వారు గతంలో పని చేసిన పాఠశాలలు, ప్రస్తుత పాఠశాలలు కలిపి ఈ నెల 01 నాటికి గల సీనియారిటీ పరిగణలోకి తీసుకొని ట్రాన్స్ ఫర్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.

## కరెంటు కష్టాలు తీర్చాలి

### -- బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

*శంకరపట్నం, ప్రభాత వార్త:*



దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు తెలంగాణ ప్రభుత్వం సిఎం కేసీఆర్ కరెంట్ కష్టాలను తీసుకువచ్చారని, రైతుల కరెంటు కష్టాలను తీర్చాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ శంకరపట్నం మండల మాజీ ఉపాధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీ డి. మహేందర్ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పల్లె శివారెడ్డిలు మాట్లాడుతూ.... తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు చేస్తూ తెలంగాణ లో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారని ప్రతిక ప్రకటనలు చేసుకుని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో రైతులకు గత నెల రోజుల నుండి కరెంటు కష్టాలు ఉన్నాయని రైతులకు సమయానికి విద్యుత్ అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు స్పందించి విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని అన్నారు. సమాచారం తెలుసుకున్న కేశవపట్నం ఏఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ రామచంద్రం సిబ్బందితో ధర్నా స్థలం చేరుకుని ధర్నా కార్యక్రమాన్ని విరవింపజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్లె శివ రెడ్డి, రేమిడి రాజిరెడ్డి, కట్కూరి ప్రభాకర్ రెడ్డి, కోమల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నిమ్మశెట్టి సంపత్, తిరుపతి, పూదరి తిరుపతి, చింతల సురేష్, బదుగు రవి, మహేందర్‌రెడ్డి, దున్నపోతుల కుమార్, ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి, కేశవేణి సది, మల్లేష్, మునిగంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## డబుల్ బెడ్ రూం ఇండ్లకు నిరుపేదలు దరఖాస్తు చేసుకోండి

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో నివాస గృహాలు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఈనెల 10 వ తారీకు వరకు అర్జీలు సమర్పించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లు జత చేయాలని తహశీల్దార్ తెలిపారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన వేపూరి మల్లయ్య గౌడ్ అనే వ్యక్తి వృత్తిలో భాగంగా బుధవారం ఉదయం తాడిచెట్టు పైకి ఎక్కే క్రమంలో మోకు జారీ చెట్టుపై నుండి జారీ పడ్డాడు. చేతికి, కాళ్ళకు తీవ్ర గాయాలు కాగా ఓదెలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## 10 మండలాల కో ఆర్డినేటర్ల నియామకం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

బిజెపి రామగుండం నియోజక వర్గ ప్రభారి ఆరుముళ్ల పోచం సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపు



మేరకు నియోజక వర్గంలో ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ విజయవంతం కోసం 10 మండలాల కో ఆర్డినేటర్లను బుధవారం సమావేశం నిర్వహించి నియ మించారు. మల్కాపూర్ మండల కో ఆర్డినేటర్‌గా గుండ బోయిన లక్ష్మణ్ యాదవ్, జనగామ కో ఆర్డినేటర్‌గా గాండ్ల ధర్మపురి, గౌతమ్‌నగర్ మండల కో ఆర్డినేటర్‌గా సొమారపు లావణ్య, 5వ ఇంక్లయిన్ కో ఆర్డినేటర్‌గా కాశిపేట శివాజీ, ఎల్‌బినగర్ కో ఆర్డినేటర్‌గా కోదాటి ప్రవీణ్, అడ్డగుంటపల్లి కో ఆర్డినేటర్‌గా మాతంగి రేణుక, మైటింక్లయిన్‌కాలనీ కో ఆర్డినేటర్‌గా క్యాతం వెంకట రమణ, పాలకుర్తి కో ఆర్డినేటర్‌గా జక్కుల నరహరిని నియమించారు.

## కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఏఎల్ఓకు వినతి పత్రం

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హుజురాబాద్ లేబర్ ఆఫీసర్ ఏఎల్ఓ చందనకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ.... కార్మికుల పెండింగ్ సమస్యలపై మండలాల్లో సిటీలో కార్మికుల అడ్డాల వద్ద మౌళిక వసతులు షెడ్లు నిర్మించాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేస్తూ 5000 పెన్షన్ ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, తాడివేణి రవి, పిట్టల తిరుపతి, కన్నం సదానందం, మేకల రవి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడప తిరుగుతున్న రాజ్‌ఠాకూర్

**- స్వాగతం పలుకుతున్న ప్రజలు**
**- 3వ రోజు పాదయాత్ర - 41, 27వ డివిజన్లలో యాత్ర సక్సెస్**



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర విజయవంతంగా జరిగింది. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తితో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ భారీ జనసందోహంతో ముందుకెళ్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా నేడు 41, 27వ డివిజన్లలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఆడపడుచులను, పెద్దవాళ్లను, అలాగే ప్రతీ ఒక్కరిని కలుపుకుంటూ పోతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రాబోయే రోజులలో ఖచ్చితంగా తన గెలుపు కోసం మద్ధతు ఇవ్వాలని చెప్పి వారిని కోరడం జరుగుతంది. గతంలో ఎన్నో సార్లు ఎవరెవరికో అవకాశాలు ఇచ్చారు, అలాగే ఈ సారి నాకు అవకాశం ఇచ్చి చూడండి, ప్రతీ సమస్య పరిష్కారం చూపుతా, అదేవిధంగా నియోజక వర్గంలో ఉన్న సమస్యల పట్ల అంకిత భావంతో పని చేస్తానని, నాకు రామగుండం ఎమ్మెల్యేగా ఈ సారి అవకాశం ఇస్తే నేను అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని చెప్పేసి నేను చూపించి సమాధానం, నేను చేసే పనిలోనే అభివృద్ధిలోనే ఉంటుందని చెప్పి బుధవారం గడపగడపకు తిరుగుతూ ప్రజల మద్ధతు కూడగట్టుకుంటున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వెంట అధిక సంఖ్యలో ప్రజానీకం పాద యాత్ర గుండా ఆయనకు మద్ధతుగా మీ గెలుపు కోసం పని చేస్తామని, మేము కూడా మీ గెలుపులో భాగస్వామ్యం అవుతామని, మీతో చేయిలో చేయి కలుపుతూ అడుగులో అడుగు వేస్తూ మీ వెంట నడుస్తామని చెప్పి ప్రజలంతా బయలు దేరుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు గాదం విజయానంద్, ముస్తాఫా, తాళ్లపల్లి యుగేంధర్, పిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్, గట్ల రమేష్, ఫజల్, మారెల్లి రాజిరెడ్డి, బొమ్మక రాజేష్, మేకల పోచం, తిప్పారపు శ్రీనివాస్, దశరథం, దూళికట్ట సతీష్, కౌటం సతీష్ తదితరులున్నారు.

## ఆరోగ్య తెలంగాణే రాష్ట్ర సిఎం కేసీఆర్ ధ్యేయం

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఆరోగ్య తెలంగాణే సిఎం కేసీఆర్ ధ్యేయం అని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లిలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధా సదానందంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ దేశిని రాధా సదానందం, బొద్దుల రవీందర్, ఎలగందుల శ్రీహరి, డాక్టర్స్ మౌనిక, దివ్య, సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఎన్ఎంలు వాణీశ్రీ, హైమవతి, శ్యామల, ఆశ వర్కర్స్, సిఎల్‌ఆర్‌పి, ఆర్‌పిలు నోముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎఫ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణి

తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మండలం లోని పంగిడి మాదర పంచాయితీలోని సల్పల గూడ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు సిపిఎఫ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ప్రమాదం జరిగిందని తెలుసుకున్న తాము బాధిత కుటుంబాలను పరమార్శించడం జరిగిందన్నారు. ఒకోక్క కుటుంబా నికి రెండు వారాలకు సరిపడే నిత్యవసర సరుకులను అలాగే దుప్పట్లను, వంటపాత్రలను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఎఫ్ ప్రోగ్రాం అధికారి చంద్రకాంత్, సీనియర్ ప్రోగ్రా కోఆర్డి నేటర్ కుమార్, కోఆర్డినేటర్లు కవిత, అనిల్, మహేందర్, కైలాష్, తదితరులు పాల్గోన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీపీ తానుపర్తి స్రవంతి**

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత శిబిరాల్లో కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య, నారాయణపల్లె సర్పంచి మాడ కొండల్ రెడ్డిలు అన్నారు. బుధవారం ఎలిగేడు నారాయణపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. 43 మందికి రీడింగ్ అద్దాలను అందించినట్లు వైద్యాధికారి నిస్సి క్రిష్టనా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైద్యాధికారి జి.స్వప్నలతో పాటు ఏఎన్ఎంలు ఆశలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**జిల్లా జెడ్పి చైర్మెన్ కోవ లక్ష్మి**

తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మండలంలోని పంగిడిమాదర పంచాయితీలోని సల్పలగూడ గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఇండ్లు పూర్తిగా దగ్ధం అయిన బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని కుమ్రంభీం జిల్లా జెడ్పి చైర్మెన్ కోవ లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం అగ్నిప్రమాదంలో ఆరు ఇండ్లు కోల్పోయిన బాధిత కుంటుంబాలను ఆమే పరమార్శించారు. ఈ సందర్భంగా బాధితులకు నిత్యవసర సరుకులను, బట్టలను, వంట పాత్రలతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ షాట్‌సర్క్యూట్ కారణంగా ఇంత పెద్ద ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. దీంతో ఆరు కుటుంబాలు పూర్తి నిర్వాసితులు అయ్యారని వారికి ప్రభుత్వం నుండి వచ్చే పరిహారాన్ని అతి త్వరలో అందేలా చూస్తామన్నారు. బాధితులు ఆందోళనకు గురికావద్దని తక్షణమే షెడ్లు నిర్మించుకో వడానికి ఐటిడిఏ ద్వారా రేకుల మంజూరికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి, గ్రంథాలయ చైర్మెన్ కనక యాదవరావు, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ హన్మండ్ల జగదీష్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గుణవంత్ రావు, ఎంపిటిసి కేశవరావు, సర్పంచ్‌లు జంగు, సుజాత, చిన్న రాజు, పిఎస్‌సిఎస్ చైర్మెన్ చుంచు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టి నాయకులు ముత్యం రాజయ్య, బుర్ర మధూకర్, కిలిశెట్టి శంకర్, తదితరులు పాల్గోన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి, రామన్నపల్లి పాఠశాలను బుధవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సందర్శించి



పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలలలో విద్యాబోధన, వసతులు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని వారు విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వసతులను, వంటలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిం చాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో బొద్దుల రవీందర్, కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**తిర్యాని ఎంఈవో వెంకటేశ్వర స్వామి**

తిర్యాని,ప్రభాతవార్త;



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తిర్యాని మండల విద్యాధి కారి ఎం వెంకటేశ్వర స్వామి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఎంఈవో మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఎస్ రాముతో కలిసి మండలంలోని మోహింద, మాలగూడ, తలండి మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలతో పాటు సుంగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలను సంద ర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామార్థ్యాలను పెంపోదించాలన్నారు. పాఠశాలలకు తరుచుగా గైర్హాజరు అయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారు పాఠశాలలకు క్రమంతప్పకుండా వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రతి పనిదినం రోజున క్రమం తప్పకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న బోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## హత్య కేసులో ఆరుగురిపై కేసు నమోదు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున రాణవేణి గణేష్‌ను దారుణంగా హత్యచేసిన సంఘటనలో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. రాణవేని లావణ్య, సింగరేణి బుచ్చవ్వ, రాణవేణి భానుచందర్, మృతుని భార్య స్వప్న, సింగరవేణి హరీష్, రాణవేణి శరత్‌చంద్రలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

జగిత్యాల వార్త

# ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం

### - బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల చిత్రపటాలకు తంగళపల్లి మండలం లోని టెక్స్‌టైల్ పార్కు కమాన్ ఆవరణలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఉపాధిహామీకి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నిధులు పెంచి ఉపాధి కూలీలకు భరోసా కల్పించిం దన్నారు. దళితుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సాగు, తాగు, బీసీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతినేని చంద్రరావు, కొక్కిల అంగరావు, వన్యాల శ్రీనివాస్‌రెడ్డి, అమర్ రావు, చెన్నమనేని రాజేశ్వర్ రావు, గుంటి మహేష్, శ్రీనివాస్, గుగ్గిళ్ల కృష్ణగౌడ్, శ్రవణ్, ఆంటోని, రాజు, సిలివేరి స్టెప్పీ, ప్రవీణ్, మారం దేవయ్య, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన దూడ సంజన రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో రోడ్డు యాక్సిడెంట్‌లో చనిపోయింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ.5 వేలు తక్షణ సహాయంగా అందించారు.సుభాష్ వెంట జిల్లా కార్యదర్శి పెద్దనవేని శంకర్,మండల ఉపాధ్యాక్షులు నగునూరి నర్సగౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న,ఉపాధ్యాక్షులు మసర్తి నర్సయ్య,నక్క శంకర్,పట్టణ యూత్ అధ్యక్షులు సికిరి అంజిత్‌కుమార్,నగునూరి వెంకన్న,బారతపు మహేష్,పొనకంటి కైలాసం,నగునూరి నర్సగౌడ్,దసర్తి పోసన్న,బల్లపెల్లి లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



కుష్టి వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జూలపల్లి విద్యాధికారి సంపత్‌రెడ్డి అన్నారు. బుధవారం కుష్టి వ్యాధి అవగాహన పక్షయోత్సవాల్లో భాగంగా పెద్దాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించి కుష్టి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం విద్యార్థుల ప్రతిజ్ఞ చేయించారు. కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఎంవో ప్రకాష్‌రావు,ప్రిన్సిపాల్, ఎఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.

## ముస్త్యాలలో కంటి వెలుగు కార్యక్రమం

*రామగిరి, ప్రభాతవార్త.*



మండలంలోని ముస్త్యాల గ్రామ పంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ రామగిరి లావణ్యతో కలిసి ఎంపిపి ఆరెల్లి దేవక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, కార్యదర్శి పరుషురాం, నాయకులు ఆరెల్లి కొమురయ్య, బాసినేని సత్యనారాయణ రావు, వైద్య అధికారి ముస్త్యాల పిహెచ్‌సి కొలనస్, ముస్త్యాల వంశీకృష్ణ, అప్తో జె.స్వరూప, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తిరుమల, జ్యోతి, రాజేశ్వరీ, లక్ష్మి తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన వినియోగదారుల హక్కుల సంస్థ బృందం

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



రామగిరి మండలంలోని చందనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపాలు ఉన్నాయని విద్యార్థులు వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా అధ్యక్షులు కొండ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన బుధవారం స్కూల్‌ను సందర్శించారు. భోజనంలో నాణ్యత లోపించిందని, ఇక మీద ఇలాంటి జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట సంస్థ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కపాక సంపత్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సాయి, భాను చందర్, హైమత్, విద్యార్థుల తల్లిదండ్రులు ఎండి.అజిత్, పొన్నం శివ, ఎండి.జలీల్, కుమ్మరి సామి ఉన్నారు.

## మంత్రి కేటీఆర్ అండతో రెండు ఆలయాలను సుందరంగా నిర్మించుకుందాం

### - మల్లికార్జున స్వామి, బీరప్పల ఆలయ నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణంలోని సర్దార్‌పూర్ గ్రామ గొల్ల, కురుమల ఆహ్వానం మేరకు వారితో కలిసి బుధవారం మల్లన్న, బీరప్పల ఆలయ నిర్మాణాల కోసం జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు ఈ ఆలయ నిర్మాణాల కోసం మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించేలా చొరవ తీసుకోవాలని భాస్కర్‌ను గ్రామ గొల్ల, కురుమలు కోరారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గొల్ల, కురుమల ఆరాధ్య దైవమైన మల్లన్న, బీరప్పల ఆలయ నిర్మాణాల విషయాన్ని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు అయ్యేలా కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. గొల్ల, కురుమలు ఐక్యతతో ఉండి రెండు ఆలయాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ఆలయ నిర్మాణాల కోసం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు జూపల్లి శ్రీనాథ్‌రావు, దేవేందర్‌రావు, అగ్గి రాములు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండ నరసయ్య యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జెగ్గని మల్లేశం యాదవ్, స్థానిక గొల్ల, కురుమలు తదితరులు ఉన్నారు.

## మృతురాలి దాన సంస్కారానికి ఆర్థిక సహాయం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని చేగుర్తి సంపత్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ వెంటనే స్పందించి మృతురాలి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతర్ల కాంతయ్య,మండల ప్రధాన కార్యదర్శి అమరగోని శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్,కొక్కుల రాజమౌళిలు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో యువకుడు దారుణ హత్య

*చందుర్తి, ప్రభాతవార్త :*





చందుర్తి మండలం రుద్రంగి గ్రామానికి చెందిన రాణవేని గణేష్(28) అనే యువకుడు నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యాడు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గణేష్ భార్య స్వప్న అమ్మమ్మ ఊరు నర్సింగాపూర్‌కు కావడంతో అక్కడికి వచ్చారు. భార్యభర్తల మధ్య తరచూ వివాదాలు జరగడంతో కోపోద్రిక్తులైన భారయ స్వప్న కుటుంబ సభ్యులతో కలిసి గొడ్డలితో దారుణంగా హత్య చేశారు. గణేష్‌కు వట్టెమలు గ్రామానికి చెందిన స్వప్నతో వివాహామైంది. తరచూ కుటుంబంలో గొడవలు కావడంతో స్వప్న వేములవాడ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో గణేష్‌పై ఫిర్యాదు చేసింది. స్వప్న అమ్మమ్మ గ్రామం నర్సింగాపూర్ కావడంతో అక్కడ ఉండడంతో మంగళవారం రాత్రి గణేష్ నర్సింగాపూర్ గ్రామానికి వచ్చాడు. ఇంట్లో గొడవ జరగడంతో స్వప్న కుటుంబ సభ్యులు గణేష్ కంట్లో కారం పొడి చల్లి గొడ్డలితో అతి దారుణంగా నరికి చంపారు. బుధవారం తెల్లవారుజామున ఈ హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. నర్సింగాపూర్ గ్రామంలో తరచూ హత్యలు జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. మృతుడు గణేష్‌కు 18 నెలలు కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం గణేష్ భార్య గర్భిణీ. మృతుడి తండ్రి చంద్రం అనుమానితులపై చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి నాగేంద్రచారి, చందుర్తి సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితులు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం.

మెటుపల్లి వార్త

## శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి ప్రమాణస్వీకారం

ఎలిగేడు,(ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా రెండవసారి ఎన్నికైన మల్లారెడ్డి పాలకవర్గ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు పాలకవర్గం సహకారంతో దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామ రాజేశ్వర్‌రెడ్డి,కోశాధికారి పెద్ద రాజేశం, సభ్యులు కోమటిరెడ్డి,కిషన్‌రెడ్డి,బద్ద మల్లారెడ్డి,గడ్డం శ్రీనివాస్‌రెడ్డి,ఎలేటి మల్లారెడ్డి,కీర్తిశేషులు అల్లంకి భూమయ్య సుశీలల సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన బొద్దుల

ఎలిగేడు,(ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ జన్మదిన పురస్కరించుకొని కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొద్దుల మాట్లాడుతూ ఈ టూర్నమెంట్లో దేశంలోని 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. లక్ష రూపాయలు రెండు విజేతకు 50 వేలు అందిస్తా మన్నారు. బిఆర్ఎస్ పార్టీలో సేవాదళం చురుకుగా పనిచేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో బీసీసీఐ ప్రతినిధులు ఎంపైర్లు క్రీడాకారులు కేసీఆర్ సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.

## మండల నిర్మాణానికి రూ.5లక్షల విరాళం

గోదావరిఖని, (ప్రభాతవార్త.



ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం మండల నిర్మాణం కోసం 5లక్షల రూపాయలను రామగుండం నియోజక వర్గానికి చెందిన అంబటి సంతోష్ రావు అర్చన దంపతులు విరాళంగా బుధవారం అందజేశారు. ముందుగా వారు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భ్రమరాంబ దేవి, మల్లికార్జున స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, డైరెక్టర్లు దాసరి రాజన్న, మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, క్రరె కుమారస్వామి, కనికి రెడ్డి సతీష్, చింతం వెంకటస్వామి, దుగ్యాల నర్సింహా రావుకు ఈ విరాళాన్ని అందజేశారు. కాగా అంబటి సంతోష్ రావు అర్చన దంపతులను ఆలయ చైర్మన్ మేకల మల్లేశం ఘనంగా సన్మానించి, స్వామివారి చిత్ర పటాన్ని అందజేశారు.

# ఓదెల మల్లన్న ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు

ఓదెల, (ప్రభాత వార్త:



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో నూతన ఆలయాలు నిర్మించిన సందర్భంగా వీరభద్రస్వామి బంగారు పోచమ్మ మధునం పోచమ్మ అలాగే కోనేరు ఫిబ్రవరి 9వ తారీకు గురువారం విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా బుధవారం ప్రధాన అర్చకులు వీరభద్రయ్య వేద పండితుల మధ్య హోమాలు నిర్వహించి స్థాపిత మండపారాధనలు, జలాది వాసనగా ఆవనమం పూర్వ చండీ భవనం విగ్రహములకు పాలాభిషేకం, ధన్యదివాసమం, హారతి మంత్రి పుష్పం, తీర్థ ప్రసాద వితరణ పూర్వ స్థాపిత దేవత మూల మంత్ర పావనం రుద్ర ఆవనం మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రేపు జరిగే విగ్రహ ప్రతిష్ట పుణ్య కార్యక్రమాన్ని భక్తులు అధికసంఖ్యలో వచ్చి దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ ఈవో బి. సదయ్యలు తెలిపారు.

**-- ప్రత్యేక పూజలు చేసిన కాంట్రాక్టర్ అంబటి సంతోష్ రావు....**

ఆలయ చైర్మన్ అధికారులు ప్రధాన అర్చకులు డి. వీరభద్ర బృందం కాంట్రాక్టర్ అంబటి సంతోష్ రావు కి స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ధర్మకర్తలు డాక్టర్ సతీష్, వెంకటస్వామి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు కు నిధుల కేటాయింపు జీవోలకి పరిమితం కాకూడదు

**-- చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

మల్యాల, (ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం కొండగట్టు ఆలయానికి 100 కోట్ల మంజూరు చేస్తూ జీవోలు జారీ చేయడం కే పరిమితం కాకుండా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికపై పనులను ప్రారంభించాలని చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. కొండగట్టు ఆలయంకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పరచాలని కాంగ్రెస్ సాస్థాన కూడా ఎన్నో నిరసనలు, ధర్నాలు చేశామని ఎట్టకేలకు సిఎం నిధులు మంజూరు చేస్తూ తాజాగా జీవోగా విడుదల చేయడం పట్ల ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టులో మాస్టర్ ప్లాన్ అమలు చేసి ఆలయ డెవలప్‌మెంట్ అథారిటీ బోర్డును నియమించి పనులకు వేగవంతం చేసే విధంగా అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కొండగట్టు అంజన్న క్షేత్రం అభివృద్ధి జరిగితే ఈ ప్రాంతం సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

## మహాశివరాత్రి, ఉగాది పోస్టర్ల ఆవిష్కరణ

గోదావరిఖని, (ప్రభాతవార్త.



మహా శివరాత్రి, ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలు పుతూ ఐఎన్‌టియుసి ఆధ్వ ర్యంలో ముద్రించిన వాల్ పోస్ట ర్లను ఐఎన్‌టి యుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ బుధ వారం గోదావరిఖనిలో ఆవిష్క రించారు. కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నర్సింహా రెడ్డి, ధర్మపురి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, ఆర్జీ 1 బ్రాంచి సెక్రటరీ నాగరాజు, సెంట్రల్ నాయకులు అల్లావుద్దీన్, రాజయ్య తదితరులున్నారు.

## ఈ నెల 16న పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాల ఎన్నికకై సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త.

ఈ నెల 16న యైటింక్లయిన్‌కాలనీలోని హనుమాన్ గుడి ఆవరణలో పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాల ఎన్నికకై సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని సంఘం 5మెన్ కమిటీ నాయకులు బండారి రాయమల్లు, పసునూటి సాంబశివ రావు, ఆదేపు వెంకటేశ్వర్లు, అడిచర్ల వెంకట నర్సయ్య, కనకయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ, న్యూమారేడుపాక, కెకెనగర్‌లోని పద్మశాలీ కుల బాంధవులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పద్మశాలీ సేవా సంఘం, యువజన సేవా సంఘం, మహిళా సంఘాల నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడం కోసం చర్చించి సమష్టి నిర్ణయంతో నూతన కార్యవర్గాల ఎన్నికకై ఒక తేదీని నిర్ణయించడం జరుగుతుందని వారు తెలిపారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ


తిమ్మాపూర్, (ప్రభాత వార్త:



మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ తిమ్మాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బిసి జనగణన చేయాలని, బిసి రిజర్వేషన్లు 27 శాతం నుండి 52 శాతానికి పెంచాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మాతంగి అశోక్ హాజరై మాట్లాడుతూ.... రాష్ట్రంలో గాని దేశంలో గాని అన్ని రంగాల్లో ఉన్న వెనుకబడి ఉన్నటువంటి బిసిల బ్రతుకులు మారాలంటే వాళ్ళ రిజర్వేషన్లు 27 నుంచి 52 శాతం పెంచినప్పుడు మాత్రమే బాగుపడతాయని అన్నారు. అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు 10 శాతం రిజర్వేషన్లు బిజెపి ప్రభుత్వం ఇచ్చింది దాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని అన్నారు. అన్ని రంగాల్లో వెనకబడిన బిసిల జనాభా గణన చేసి వారికి ఉన్నటువంటి 27 శాతం రిజర్వేషన్లు ను 52 శాతం ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఆర్టికల్ 340 ప్రకారం బిసి జనాభా లెక్కింపు చేసి రిజర్వేషన్లు పెంచవలసిన బాధ్యత ఈ ప్రభుత్వాల మీద ఉందన్నారు. మొదటి నుండి బిసిల అభివృద్ధి కొరకు బాబా సాహెబ్ అంబేద్కర్, కాన్సిరాం పోరాటం చేయటం జరిగిందన్నారు. ఇప్పుడు బిఎస్‌పి అధినేత్రి కుమారి మాయవతి నాయకత్వంలో దేశవ్యాప్తంగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లు పెంచాలని కోటి సంతకాల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ కుమ్మరి సంపత్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాతంగి మల్లేశం, మండల అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ, పద్మశాలి మండల ఉపాధ్యక్షులు వద్దిరాల అఖిలాష్, తిమ్మాపూర్ సెక్టార్ అధ్యక్షులు వేల్పుల పోచయ్య యాదవ్, కార్యకర్తలు బరిగేలా మహేందర్, కనకం ప్రదీప్, చిలకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మల్యాల మండలం అధ్యక్షునిగా నులుగొండ సురేష్

మల్యాల, (ప్రభాత వార్త:



మల్యాల మండలం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నూకపల్లి గ్రామానికి చెందిన నులుగొండ సురేష్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపతి రమేష్‌లు సురేష్ కు మండల శాఖ అధ్యక్షుని బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాన్ని అందజేవారు. వివిధ సామాజిక కార్యక్రమాలతో పాటు పలు ఉద్యమాలతో పాల్గొన్నందుకు గాను సురేష్‌కు మండల శాఖ బాధ్యతలను అప్పగించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... బిసి సామాజిక వర్గాలను చైతన్య పరిచేందుకు సంఘ నాయకుల సహకారంతో పాటుపడతానని పేర్కొన్నారు.

# దళిత బంధు 2వ విడత వెంటనే విడుదల చేయాలి

**-- ఈటలపై బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి**

**-- బిజెపి జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి వెంకటేష్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



దళిత బంధు పథకంలో భాగంగా మంజూరైన లబ్ధిదారులకు 2వ విడత డబ్బులు ఇంకా పడలేదని అధికారులు స్పందించి వెంటనే 2వ విడత డబ్బులు విడుదల చేయాలని దళిత నాయకుడు, బిజెపి జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాటలు కోతలు దాటుతున్నాయి, చేతలు మాత్రం ఇంటి గడప కూడా దాటడం లేదని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. దేశ మొత్తం తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తుందని ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇస్తున్న దళిత బంధు పథకం రెండవ విడత డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వక పోవడం శోచనీయమని ఆయన అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు గుర్తించి వెంటనే రెండో విడత దళిత బంధు డబ్బులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. నీతి నిజాయితీకి మారుపేరైనా ఈటల రాజేందర్ పై కొంత మంది టిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన బొమ్మతో గెలిచిన నాయకుడు కూడా నేడు ఆయనను విమర్శించే స్థాయికి ఎదగడం సిగ్గు చేటని ఆయన అన్నారు. అభి వృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ఈటల రాజేందర్ అని హుజురాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి చేసింది ఈటల రాజేందర్ మాత్రమే అని, ఆయన చేసిన అభివృద్ధి పనులకు రంగులు పూసి మేం చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని వెంకటేష్ అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు మీరు గెలవాలనుకుంటే అభివృద్ధి చేయాలి తప్ప బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడితే ప్రజలంతా గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో మీకు తగిన విధంగా తీర్పు చెప్తారని ఆయన అన్నారు.

## నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ప్రారంభం



మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వోల్వో డంప్ ట్రక్ శిక్షణను ప్రత్యేకించి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ అర్హత గల నిరుద్యోగ యువతకు ఉపాధి, జీవనోపాధి కల్పించేందుకు సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా వివిధ ఏరియాల నుంచి ఎంపికైన వారికి టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేసి మూడు బ్యాచ్‌లకు 151 మందిని ఎంపిక చేయడం జరిగిందని, అలాగే ప్రస్తుతం ఇప్పుడు 54 మందికి శిక్షణ ఇస్తున్నామని, వీరికి 18 రోజులు ఎంవిటిసిలో బేసిక్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని, తదుపరి వోల్వో డంప్ ట్రక్ మీద 12 రోజులు ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా మెళకువలు నేర్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తదుపరి 46 రోజుల పాటు ఆన్‌ది జాబ్ ట్రైనింగ్, నేర్చుకున్న వారికి చివరలో రెండు రోజుల ఫీడ్ బ్యాక్ క్లాసులు నిర్వహించి, అర్హత గల అభ్యర్థులను వోల్వో ఆపరేటర్ గుర్తింపు సర్టిఫికేట్స్ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఒఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, ఎస్ఓటుజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, టిటిసి డిజిఎం వెంకట రమణ, వోల్వో కంపెనీ నేషనల్ సేల్స్ మెనేజర్ ఆశీర్వాద్, ఓజా, దక్షిణ భారత దేశ సేల్స్ మెనేజర్ బొల్లం సుమంత్, వోల్వో కంపెనీ స్కిల్ డెవలప్‌మెంట్ మెనేజర్ హరిబాబు, విటిసి మెనేజర్ డినీల్, సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, ఎస్ఐసి రామయ్య తదితరులున్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి నాయకులను అదుపులోకి తీసుకున్న సిపి సారంగపాణి

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం అసెంబ్లీ ముట్టడికి యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అసెంబ్లీ ముట్టడికి పిలుపు మేరకు హైదరాబాద్ విచ్చేసిన పెద్దపల్లి జిల్లా యాదవులకు ముందే గుర్తించిన పెద్దపల్లి ఎక్స్ ఏసిపి ఇప్పుడు హైదరాబాద్ సిపిగా ఉన్న ఏసిబి సారంగపాణి అసెంబ్లీ ముందుకు వెళ్ళిన తర్వాత ముందస్తుగా గుర్తించి యాదవ సోదరులకు అడ్డుకుని బయటికి తీసుకువచ్చి వదిలివేశారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్, పెగడ రమేష్ యాదవ్, జంగం కొమురయ్య యాదవ్, దొంగల సతీష్ యాదవ్, సాయికృష్ణ యాదవ్, అసరి ఎర్రయ్య యాదవ్, వేల్పుల రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగాన్ని బడ్జెట్‌లో మొండి చేయి చూపిన రాష్ట్ర ప్రభుత్వం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*




విద్యారంగాన్నికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందన్నారు. బడుగు, బలహీన, మధ్యతరగతి, పేద విద్యార్థులకు అందని దాక్షగా మారిందన్నారు. గత సంవత్సరం బడ్జెట్ కంటే 7.5 శాతం కేంద్ర ప్రభుత్వం పెంచిన విద్యకు మాత్రం ఒక్క శాతం పెంచడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యాకు అనుగుణంగా కేటాయించవడం జరగలేదని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు హామి చేయడం లేదని అన్నారు. ఈ నిరసన కార్య క్రమంలో ఉపాధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మనోజ్, రాకేష్, వేణు, సాధిక్, సచిన్, శశి, విగ్నేష్, పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



బాలికలు, మహిళలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని రాజేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కళాశాల జాతీయ సేవా పథకం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్ కరీంనగర్ సంయుక్తంగా విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రధాన కార్యదర్శి, అడిషనల్ చైల్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అరవింద గ్రేడ్ - 1 సూపర్‌వైజర్ శ్రీలత ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... ఈ మధ్య కాలంలో బాలికలు ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. 18 నుండి 49 వయసు గల మహిళలు రక్తహీనతతో బాధపడుతూన్నారని తెలిపారు. ఈ సమస్యల నుండి విముక్తి పొందడం కోసం హెల్త్ డైరీ ఆప్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ ఆప్ ని బాలికలు, మహిళలు వారి మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకునే విధానం వివరించారు. ఎప్పటికప్పుడు ఆరోగ్యం గురించి తెలుసుకునే సమాచారం చూపించారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విధిగా హెల్త్ డైరీ ఆప్ డౌన్‌లోడ్ చేసుకుని వివిధ ఆరోగ్య సమస్యలు అధిగమించి వివిధ ఆరోగ్య సూచనలను పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సేడిపివి గ్రేడ్ - 1 సూపర్‌వైజర్ శ్రీలత, కళాశాల ప్రధాన కార్యదర్శి దాజి శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్స్ వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థినులు పాల్గొన్నారు.




## రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ దోమలకుంట, శాలపల్లి గ్రామాల నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ అధ్వర్యంలో ఎన్నుకున్నారు. దోమలకుంట గ్రామ శాఖ అధ్యక్షులుగా బండారి సతీష్, ఉపాధ్యక్షులుగా బత్తిని సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా బాలె అంజయ్య, కార్యదర్శిగా ఎడెల్లి తిరుపతి, కోశాధికారిగా గాదర్ల గంగయ్య, కార్యవర్గ సభ్యులుగా గాదర్ల లక్ష్మణ్, భాస్కర్, సత్తయ్య, బాలె రవి, ఎల్లెంకి గోపాల్, నరుకుల మహేష్, మ్యాగెని ఎల్లయ్య, శాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా బొద్దు రమేష్, ఉపాధ్యక్షులుగా ఆడువ తిరుపతి, ప్రధాన కార్యదర్శి పున్నం సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా కాసరవేన నవీన్, బొద్దు అజేయ్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కంటి వెలుగు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



పట్టణంలోని 26 వార్డులో ప్రజలందరు కంటి వెలుగు కార్యక్ర మన్ని సద్వినియోగం చేసు కోవాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. బుధవారం 26,39 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ఆరు రోజులు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు పరిక్షలు నిర్వహించిన మందులను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న బిజెపిలోకి లగిశెట్టి శ్రీనివాస్ చేరిక

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



ఈ నెల 10న బిజెపి లోకి పద్మశాలి రాష్ట్ర ఉపాధ్య క్షుడు లగిశెట్టి శ్రీనివాస్ చేరడం జరుగు తందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామ కృష్ణ అన్నారు. బుధవారం నిర్వ హించిన సమా వేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ హైదరాబా ద్‌లోని నాంపెల్లి బిజెపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో చేరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అసెంబ్లీ పాలక్ రాణి రుద్రమ, ఇంచార్జి మోహన్ రెడ్డి, అవునూరి రమాకాంత్, మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి, మల్లికార్జున్, శీలం రాజు, కౌన్సిలర్ బాస్కర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ**

జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండల కేంద్రం నుండి భీమారం మండల కేంద్రం వరకు తలపెట్టిన ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ,కొండాపూర్ గ్రామాల పరిధిలో బైపాస్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన పరిశీలన చేపట్టాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషాకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మేడిపల్లి మండల కేంద్రం నుండి భీమారం మండల కేంద్రం వరకు సెంట్రల్ రోడ్డు ఫండ్ ద్వారా తలపెట్టిన ఆర్ అండ్ బి విస్తరణ పనులు ప్రస్తుతం మేడిపల్లి,కొండాపూర్ గ్రామాల పరిధిలో ప్రస్తుత ఆర్ అండ్ బి కేవలం 20 వెడల్పుతో ఇరుకుగా ఉండటంతో,వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారడంతో,రహదారి ప్రయాణికులు అసౌకర్యానికి గురి కావడం,సాయంత్రం వేళల్లో వాహనాలు నిలిచిపోవుట తరుచు గమనిస్తున్నామన్నారు.ఈ పరిస్థితిలో ప్రస్తుతం తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులు మేడిపల్లి,కొండాపూర్ గ్రామ పరిధిలకు బదులు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డులు గ్రామ శివారు బయట నుండి పరిశీలిస్తే అవసరమైతే భూసేకరణకు ప్రస్తుతం మంజూరిలో ఉన్నటువంటి సీఆర్ఎఫ్ నిధులను కూడా వినియోగించుకొనే అవకాశముందన్నారు.కావున ఈ పరిస్థితిలో మేడిపల్లి నుండి ప్రతిపాదించబడుతున్న ఆర్ అండ్ బి విస్తరణ భీమారం, గోవిందారం ద్వారా చందుర్తి మండల కేంద్రం నుండి వేములవాడ ద్వారా హైదరాబాద్ లింక్ రోడ్డు ద్వారా విస్తరింపజేయబడే అవకాశమున్నందున భవిష్యత్తు అవసరాల దృష్ట్యా, ముందస్తు ప్రణాళికగా,ప్రస్తుతం మేడిపల్లి మండల కేంద్రం నుండి భీమారం మండల కేంద్రం వరకు ప్రతిపాదించబడుతున్న రోడ్డు విస్తరణ పనులు మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల పరిధిలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయుటకు, అవసరమైన పరిశీలన జరిపి, అవసరమైనచో సదరు ప్రతిపాదిత బైపాస్



రోడ్డు నిర్మాణ పనుల భూసేకరణకు కావలసిన నిధులను రోడ్డు నిర్మాణం కొరకు మంజూరి చేయబడిన నిధుల నుండి వినియోగించుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు.

# కన్నోళ్లను కాదన్న కొడుకులపై ఆర్డీవోకు ఫిర్యాదు

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల మండలం గోవిందుపల్లి గ్రామానికి చెందిన కొలగాని లచ్చుమ్,కొలగాని శంకరమ్మ అనే వయోవృద్దులైన తల్లిదండ్రులు తమను వారి కుమారులు నానా హింసలు పెడుతున్నారని,ఎలాంటి పోషణ ఖర్చులు ఇవ్వకపోగా ఇంట్లో నుంచి కొట్టి గెంటి వేశారని,తల్లి శంకరమ్మను మోరీలో నెట్టగా ఆమె చెయ్యి విరిగిందని,మమ్ములను చంపుతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని వయోవృద్దుల సంరక్షణ ట్రిబ్యూనల్ చైర్మన్ ఆర్డీవో మాధురికి బుధవారం ఫిర్యాదు చేశారు.బుధవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో వారు జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంతో కలిసి విలేకరులతో మాట్లాడారు.మా పోషణ,నివాస ఖర్చుల కోసం తన పేరు మీద ఉన్న భూమి అమ్ముకోవడానికి ప్రయత్నిస్తే ఎవరూ కొనకుండా బెదిరింపులు చేస్తున్నారని, మాకు ఆశ్రయం ఇచ్చిన మా అల్లుడిని, కూతుర్ని, మనుమడిని బెదిరింపులు చేస్తూ మమ్మల్ని వారి ఇంటి నుండి సైతం వెళ్లగొట్లాలని ప్రయత్నాలు చేస్తున్నారని, ఇదివరకు భూమి, ఇంటి స్థలాలు



ఇచ్చినా,ముగ్గురికి మూడు ఇండ్లు కట్టించినా మిగిలిన నా భూమిని సైతం వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయమని లేకుంటే చంపుతామని బెదిరింపులు చేస్తున్నారని ఆ వయోవృద్దులైన తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కళ్ల నీళ్లు పెట్టుకున్నారు.తమకు తమ కొడుకులతో ప్రాణ భయం ఉందని తమకు పోలీసుల రక్షణ కల్పించాలని ఆర్డీవోను కోరారు.జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్దుల సంరక్షణ చట్టం మేరకు తల్లిదండ్రులైన వయోవృద్దులను నిరాదరణకు,వేధింపులకు గురిచేసిన కొడుకులకు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించే వీలును ట్రిబ్యునల్ చైర్మన్‌లు అయిన ఆర్డీవోలకు అవకాశం ఉందన్నారు.ఆ వయోవృద్దుల వెంట తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరిఅశోక్‌కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కాన్సిలియేషన్ అధికారులు పిసి హన్మంతరెడ్డి, రగుపతి, వి.ప్రకాష్, పి.అశోక్‌రావు, సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జలపతిరెడ్డి మృతికి కారకుడైన దామోదర్‌రావును అరెస్ట్ చేయాలి


**- జిల్లా ఎస్పీకి బిఎస్పీ ఆధ్వర్యంలో మృతుడి భార్య,కూతురు వినతి**

**- మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన - బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి మృతికి కారకుడైన జగిత్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావును వెంటనే అరెస్టు చేయాలని జగిత్యాల ఎస్పీకి బాధితుల తరపున బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని భార్య,కూతరుతో కలిసి బుధవారం వినతిపత్రం ఇచ్చారు.జలపతిరెడ్డితో పాటు ఆయన ఇద్దరు కూతుర్లను,బావిలో తోసి తాను మృతి చెందిన సంగతి తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నర్సింగాపూర్ వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ప్రవీణ్ కుమార్ తెలిపారు.డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు నాయకులు ఎస్పీని బాధితులతో కలిసి మృతుడు జలపతిరెడ్డి వీడియో కాల్‌లో దామోదర్‌రావు కారణంగానే చనిపోతున్నానని క్లుప్తంగా వివరించడం జరిగిందని వెంటనే దామోదర్ రావును అరెస్టు చేయాలని కోరారు.లేనట్టయితే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా



ఇంచార్జీ మద్దెల నారాయణ, జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రిలు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్‌కుమార్,ఉపాద్యాక్షులు దేవి సింగ్‌రాథోడ్, జిల్లా బివిఎఫ్ కన్వీనర్ తిరుపతిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిసిలకు చట్ట సభలలో రిజర్వేషన్ కల్పించాలని, జనగణన చేపట్టాలని, పలు డిమాండ్లతో రాజ్యసభ సభ్యులు, బిసి సంఘం నాయకులు ఆర్.క్రిష్ణ ఆధ ర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పెద్దపల్లి జిల్లా నుంచి అధిక సంఖ్యలో బిసి నాయకులు తరలివెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరా న్లో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా బిసి నాయకులను ఆర్.క్రిష్ణయ్య ప్రత్యేకంగా అభినందించారు. ధర్నా అనంతరం ఆర్.క్రిష్ణయ్య బిసి సంఘం జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దాసరి హనుమయ్యతోపాటు జూలపల్లి మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జెట్టి సతీష్, కట్ట నరేంద్ర చారి, జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ గౌడ్, సాగర్, శ్రీనివాస్, స్వరూప, శ్యాం తదితరులున్నారు.

## కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో

# కంటి వెలుగు 2వ వైద్య శిబిరం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాలతో కమీషనరేట్ సిపిఓ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, హోంగార్డ్స్ సిబ్బంది కోసం కంటి వెలుగు 2 కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేకంగా కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కృపాభాయి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి కళ్లద్దాలు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని రెండు రోజుల పాటు కొనసాగించడం జరుగుతుందని, ఈ రెండో దఫా కంటి వెలుగు శిబిరాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎఆర్ ఎసిపి సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మోహన్‌లు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీధర్, విష్ణు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, శ్రీనివాస్, బీమేష్, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, డాక్టర్ పవన్ ఐ స్పెషలిస్ట్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

# కేసీఆర్ సేవా దళం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కెసిఆర్ సేవా దళం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్‌బిస్టేడియంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రికెట్ కప్ టోర్నమెంట్‌లో భాగంగా బుధవారం కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కెసిఆర్ సేవా దళం ఆధ్వర్యంలో ఈ పోటీలను ప్రారంభించడం జరిగిందని, 16 వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. గెలుపొందిన జట్టుకు లక్ష రూపాయలు, రన్నర్ జట్టుకు 50వేల రూపాయల నగదు బహుమతి అందజేస్తామని చెప్పారు. సిఎం కెసిఆర్ రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించాలని ఆయన ఆకాంక్షించారు. కార క్రమంలోబిసిసిఐ ప్రతినిధులు, ఎంపైర్లు, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కెసిఆర్ సేవా దళం సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**పెద్దపల్లి, ప్రభాతవార్త** శాతవాహన యూనివర్శిటీ మంగళవారం ప్రకటించి డిగ్రీ 3వ, 5వ సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బిఎస్సీ, బికాం విభాగంలో రాధారపు శైలజ 9.53, సుల్తానా 9.37, కూనపల్లవి 9.33, శాగుప్త నాజ్ 9.32, చాతరాజు రుచిత 9.25, కొలిపాక మనస్విని 9.11 , దన్నమనేని అక్షిత 9.11, తీగల సందీప్ కుమార్ 9.10, కలవేన కోమలత, 9.09, ఐద అంజలి 9.05 మార్కులు సాధించారు. 8.0 పిజిఎపైన 137 మంది విద్యార్థులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకులు అభినందించారు.



# పాఠశాల గ్రంథాలయం చిన్నారులకు విజ్ఞానం





**చందుర్తి, ప్రభాతవార్త:** రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్టు అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల గ్రంధాలయ సద్వినియోగంపై తెలుసుకోవడంలో భాగంగా జిల్లా కోఆర్డినేటర్ సాక్రుబాయి చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు ఇంటింటికి వెళ్ళి విద్యార్థులు పాఠశాల గ్రంధాలయ పుస్తకాల పఠనము, పఠనా కృత్యాల అభ్యసనతో కూడిన పఠనం, విద్యార్థుల విద్యా సామర్థ్యాల అభివృద్ధిపై తల్లిదండ్రులతో చర్చించుటకు బుధవారం విద్యార్థుల ఇంటింటికి వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ సాక్రుబాయి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు నామమాత్రంగా ఉన్నాయని, విద్యార్థులు పుస్తకాలు చదవడానికి అంతగా ఆసక్తి చూపలేకపోతున్నారని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే పుస్తకాలు చదివే అలవాటు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని భావించి రూమ్ టు రీడ్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థుల విద్యా స్థాయికి అనుగుణంగా పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడానికి, రంగురంగుల చిత్రాలతో, బాల సాహిత్య పుస్తకాలతో కూడిన పాఠశాల గ్రంధాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విపత్కర కరోనా పరిస్థితుల వల్ల పిల్లలు విద్యా సామరా ్థ్యలలో వెనుకబాటును గుర్తించి రూమ్ టు రీడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరోనా సమయంలో స్వయం అభ్యసన బ్యాగులను అందజేయడం ద్వారా విద్యార్థులు ఇంటి వద్దనే స్వయంగా అభ్యసనం కొనసాగించి సామర్థ్యాల పెంపుదలకు దోహదం చేయడం జరిగిందని, విద్యార్థులు గ్రంధాలయ పుస్తకాలను ఇంటి వద్ద అభ్యసన కొనసాగించడం గురించి తల్లిదండ్రుల నుండి సమాచారం తీసుకోవడం జరుగుతుందని తద్వారా విద్యార్థుల్లో గ్రంథాలయ పుస్తకాల సద్వినియోగం ద్వారా రూమ్ టు రీడ్ పాఠశాల గ్రంధాలయం విద్యార్థులకు విద్యా సామర్థ్యాలు పెంపొందించుటకు కృషి చేస్తుందని, పిల్లలు చదివే పాఠ్యపుస్తకాలైన, సాహిత్య పుస్తకాలైన వారి భవిష్యత్తుకు పనికొచ్చేలా ఉండాలని, విద్యార్థుల్లో కుల, లింగ వివక్షత గురించి మార్పు తీసుకొస్తూ వారిలో నైతిక విలువలు పెంపొందించుటకు తల్లిదండ్రులు సహకరించాలని, ప్రత్యేక పిల్లల వార్షిక విద్యా క్యాలెండర్‌లోని రోజువారి విద్యాభ్యాస ప్రణాళికల ద్వారా తల్లిదండ్రుల సహాయంతో సంవత్సరాంతం విద్యార్థులు ఇంటి వద్దనే తల్లిదండ్రుల పర్యవేక్షణలో స్వయం అభ్యసన కొనసాగించవచ్చని, గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞానానికి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ మల్లికార్జున స్వామి

# మూడవ వార్షికోత్సవ వేడుకలు


- ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలి: వేడుకున్న గ్రామసర్పంచ్
- మొక్కులు చెల్లించుకున్న గ్రామస్థులు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి మూడవ వార్షికోత్స వేడుకలను బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామ ప్రజలంతా కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవునికి పట్నాలు వేసి బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఉప సర్పంచ్ దేవునూరి భాను కుమార్ ప్రజలతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఈ సందర్భంగా సర్పంచ్ సిరికొండ బక్కారావు స్వామివారిని వేడుకున్నారు. ఈ వేడుకల్లో ఓదెల మండల జడ్పిటిసి గంట రాములు యాదవ్ కూడా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకలను మల్లికార్జున దేవాలయ చైర్మన్ మేడగోని రాజయ్య పూజారులతో మల్లన్న దేవునికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ కులస్థులు కాసు తిరుపతి యాదవ్‌తోపాటు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం అమలు కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ప్రత్యేకంగా వర్తింపజేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తామని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హామీ ఇచ్చారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో బుధవారం అల్లం నారాయణను కలిసి దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ మాట్లాడారు. దళిత గిరిజన జర్నలిస్టులు ప్రతి నియోజక వర్గంలో 30 నుంచి 50 వరకు మంది వివిధ పత్రికల్లో పని చేస్తున్నారని, ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ వారికి ఆర్థిక స్థోమత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మఅలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని దళిత జర్నలిస్టులకు వర్తింప చేసేందుకు తమవంతు కృషి చేయాలని కోరారు. తనవంతుగా జర్నలిస్టులకు దళిత బంధు పథకం అమలు చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం ప్రెస్ అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సమాచార శాఖ, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ చంద్రమౌళిని కలిసి దళిత, గిరిజన జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ఓడేడు గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక



**ముత్తారం, ప్రభాతవార్త** మండలంలోని ఓడేడు గ్రామ శాఖ కాంగ్రెస్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ ధ్యక్షునిగా దాసరి చంద్రమౌళి, ఉపాధ్యక్షునిగా ఎండి.రజాక్, రత్నర రవి, దాసరి పురుషోత్తం, పోలం కిరణ్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల సాయి కుమార్, కోశాధికారిగా అల్లాడి రాజు, ప్రచార కార్యదర్శిగా చేరాల వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా బందారపు నారాయణ, కార్యవర్గ సభ్యులుగా అనుము రాజయ్య, సోమారపు రవిలను ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివకుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా దాసరి పవన్ కల్యాణ్, ఉపాధ్యక్షులుగా రత్న నాగరాజు, నరాల అశోక్, బిసి సెల్ అధ్యక్షునిగా నరెడ్ల సదానందం, ఉపాధ్యక్షులుగా దేవునూరి సదయ్య, రామగిరి కిరణ్ చారి , ప్రధాన కార్యదర్శిగా మారేడుగొండ మల్లయ్య, సహాయ కార్యదర్శిగా గట్టు రాజు గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షునిగా రత్న శంకర్, ఉపాధ్యక్షునిగా కల్వల మొగిలి, ప్రధాన కార్యదర్శి రత్న సంతు, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా అల్లాడి గోపాల్ రావు, ఉపాధ్యక్షులుగా కట్ల ముక్తేశ్వర చారీ, ప్రధాన కార్యదర్శిగా సుదాడి సంపత్ రావు, ఓడేడు గ్రామ సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా దాసరి పవన్‌లను ఎన్ను కున్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదం శ్రీనివాస్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, సీనియర్ నాయకులు కోటగిరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రత్న కొమురయ్య, బోయిని రాజనర్సు, తీగల సత్యనారాయణ రావు, మహమ్మద్ హుస్సేన్, రాజ మహమ్మద్, గౌరిశెట్టి సత్యనారాయణ, అల్లాడి నర్సింగ రావు, ఎండి.రాయబోసు తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన

# మున్సిపల్ చైర్ పర్సన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని 32వ వార్డులో 14.30లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి వార్డు కౌన్సెలర్ పోతాని పురుషోత్తంతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి బుధవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపపల్లి పట్టణ అభివృద్ధి ఎజెండా ముందుకు సాగుతున్నామని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందని, నూతనంగా ఏర్పడిన జిల్లాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మీర్ అహ్మద్, ఫిట్టర్ షఫీ, ప్రముఖులు కట్ట రాజనందం, కట్ట సదానందం, బూర్ల లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, దేవరకొండ వెంకన్న, దేవరకొండ గోవర్ధన్, కందునూరి ప్రభాకర్, కాంట్రాక్టర్ చంద్రమౌళి, ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.



## వార్త కథనానికి స్పందన

# ప్రమాదాలకు నిలయమైన స్పీడ్ బ్రేకర్ల తొలగింపు


ప్రమాదాలకు నిలయంగా కోల్‌కారిడాల్ రోడ్డు

స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టుల వద్ద చర్యలు తీసుకోవాలి-కార్మికులు

రామగిరి, జనవరి09, ప్రభాతవార్త



**రామగిరి, ప్రభాతవార్త:** మండలం లోని సింగరేణి సంస్థ ఆర్జీ 3 ఏరియాలోని సెంటినరీకాలనీ నుంచి నిర్మించి కోల్ కారిడార్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుందని గత కొద్ది రోజుల క్రితం వార్త దినపత్రికలో ప్రముఖంగా ప్రచూరించిన విషయం విధితమే. ఈ క్రమంలో స్పందించిన సింగరేణి యాజమాన్యం సెంటినరీకాలనీ నుంచి నిర్మించిన కోల్ కారిడార్ రోడ్డుపై ప్రమాదాలకు నిలయంగా మారుతున్న సంబంధిత స్పీడ్ బ్రేకర్లను బుధవారం తొలగించారు. ఈ క్రమంలో వాహనదారులు, సింగరేణిలో కార్మికులు, అధికారులు సింగరేణిలో అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లకై దరఖాస్తుల ఆహ్వానం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి తహశీల్దార్ ఆర్.వెంకట లక్ష్మి అన్నారు. ఈ నెల 9 నుంచి 15 వరకు డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు మీ సేవ కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా పాస్ ఫొటో, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, అర్జి దారుల వివరాలు, ఓటరు కార్డు, గుర్తింపు కార్డు, మొబైల్ నెంబర్ సమర్పించాలని సూచించారు.

# ఆదివాసీల సమస్యలపై.. 'తుడుందెబ్బ' మహాపాదయాత్ర

**ఈనెల 15న గంగారం నుండి కొత్తగూడ వరకు జయప్రదం చేయాలని జెఎసి పిలుపు**



గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఆదివాసీ సమస్యలపై ఆదివాసీ జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 15న గంగారం మండలం నుండి కొత్త గూడ మండలం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జెఎసి చైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు, కన్వీనర్లు కల్తీ వీరస్వామి, ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు ప్రకటించారు. గూడూరులో బుధవారం ఆదివాసీ జెఎసి సిక్స్ మెన్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగం ప్రకారం అమలు చేయాల్సిన జిఓనం.3ను వెంటనే అమలు చేయాలని, 29 ప్రభుత్వ శాఖల్లో జిఓలను చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో పాటు ఆదివాసీ సమస్యలపై ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లోని ఆదివాసీ పోడు రైతులకు ప్రభుత్వం శాశ్వత పట్టాలివ్వాలని, పెసా గ్రామసభల ద్వారానే గిరిజన ప్రాంతాల్లో పరిపాలన కొనసాగించాలని, వన్యప్రాణుల సంరక్షణ పేరుతో ఆదివాసీ గ్రామాల తరలింపు ఆలోచనను విరమించు కోవాలని, వలస లంబాడాలకు ఎస్టీ హోదాను రద్దు చేయాలని, వలస గిరిజనేతరులను మైదాన ప్రాంతాలకు తరలించాలని, నాన్ షెడ్యూల్ ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ జాబితాలో చేర్చాలని, గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో 317 జిఓ అమలును రద్దు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలను రక్షించుకునేందుకు, చట్టాల అమలు కొరకు, ఆదివాసీల హక్కులను కాపాడుకునేందుకు ఆదివాసీ బిడ్డలు నడుం బిగించాలని, మహాపాద యాత్రకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. జెఎసి ప్రతినిధులు సారయ్య, మోకాళ్ల శివ కుమార్, సిద్దబోయిన భాస్కర్, మోకాళ్ల

# కంప్యూటర్ మెళుకువల్లో బాలికల ప్రతిభ



గంగారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

కంప్యూటర్ నిర్వహణ మెళుకువల్లో ఈనెల 8న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న గంగారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బాలికలు తమ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి ప్రశంసాపత్రాలు పొందారని హెచ్ఎం పులుసం శ్రీనివాస్ తెలిపారు. కంప్యూటర్ విద్యలో నైపుణ్యం పెంపొందించేందుకు నిర్మాణ్ స్వచ్ఛందసంస్థ వారు గంగారం బాలికల ఆశ్రమ పాఠశాలను దత్తత తీసుకొని కంప్యూటర్ విద్య నేర్పేందుకు ఒక ట్యూటర్‌ను కూడా ఏర్పాటు చేసారన్నారు. ఈ క్రమంలో ఈనెల 7న నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న ఆశ్రమపాఠశాలకు చెందిన జె.అంజలి, కె.ప్రవళిక, డి.నమజేశ్వరి, జె.ఐశ్వర్య, పి.కృషికలు పాల్గొని నేషనల్ సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. కాగా బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశంసాపత్రాలు పొందిన బాలికలను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఇలవేల్పు జాతరను జయప్రదం చేయాలి



గంగారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని మడగూడెం శివారు కృష్ణానగర్‌లో ఈనెల 11 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ బాలకుమారస్వామి చుంచవారి ఇలవేల్పు జాతరకు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తహసిల్దార్ తోట సూర్యనారాయణ కోరారు. గంగారం తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం జాతర కరపత్రాలను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ సాంప్రదాయాలను, ఉత్సవాలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వహణ ప్రతినిధి మంచ మహేందర్ మాట్లాడుతూ జాతర నిర్వహణలో భాగంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాలను కూడా నిర్వహించడం జరుగుతుందని, విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.10016, ద్వితీయ బహుమతిగా రూ.5016లను ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరలో 11న వనం, పానుపు తరలింపు వేడుకలు, 12న దేవతల ఆవాహన, మొక్కుల చెల్లింపులు ఉంటాయని, అదేరోజు మధ్యాహ్నం గంగాస్నానం, ఆ తర్వాత గుడి మెలుగు వేడుక ఉంటాయన్నారు. 13న సాయంత్రం భక్తుల సందర్శన అనంతరం దేవతల వన ప్రవేశం ఉంటుందని, భక్తులు జాతరకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి పద్మావతి, ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ శివయ్య, ఆదివాసీ నాయకులు ఆగబోయిన రవి, సిద్దబోయిన భిక్షం, ముడిగ రాంచందర్, గొగ్గల సత్యం, పాల్గొన్నారు.

# ఈ నెల 16న ఐటీడీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూర్‌నాగారం పరిధిలోగల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈనెల 16న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10. గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో అంకిత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్హత పదోతరగతి, ఇంటర్మీడియట్, పీజీ, ఐటీఐ, డిప్లొమో, బీఫార్మసీ, ఎంఫార్మసీ, డి ఫార్మసీ, ఎంబీఏ విద్యార్హత ఉండాలని, వయస్సు 18 నుంచి 35 ఏళ్ల ఉన్న వారు అర్హులని అన్నారు. ఆసక్తి గల వారు తమ బయోడెటా, విద్యార్హత జీరాక్స్ ప్రతులతో ఈనెల 16 న (గురువారం) పలిమల గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10. గంటలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఎహెచ్ఎస్‌లో స్టడీ మెటీరియల్ పంపిణి



గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఐటిడిఎ ద్వారా అందజేస్తున్న స్టడీ మెటీరియల్‌ను ఎస్సెస్సీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షల్లో ఉత్తమ గ్రేడులు సాధించాలని ఎసిఎంఓ వీరులాల్, ఎటిడిఓ భాస్కర్‌లు కోరారు. మండలంలోని సీతానాగారం గ్రామంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన 67 మంది ఆంగ్ల, తెలుగు మాధ్యమ ఎస్ఎస్‌సి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ పంపిణికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆల్ఇన్‌వన్ పుస్తకాలతో పాటు క్యారీర్ గైడెన్స్ బుక్స్, క్యాల్కులేటర్లు, పెన్నులు, పెన్సిళ్లు, రిస్ట్‌వాచ్‌లు, నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్ఎస్ హెచ్ఎం గాంగునాయక్, ఎస్‌సిఆర్‌పి రాజేందర్, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, పరుశురాములు, రవి, వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, నాగయ్య, శ్రీనివాస్, సా ంబయ్య, సక్కుభాయి, విజయ, అరుణ, లలిత, వీరలక్ష్మి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వందేమాతరం ఫౌండేషన్ వారు నిర్వహించిన పోటీల్లో ఎస్ఎస్‌సి ఆంగ్ల మాధ్యమ విద్యార్థులు రాహుల్, బాలరాజు, చరణ్‌లు ఎంపికైనట్లు హెచ్ఎం తెలిపారు.

## ఏడు వాహనాలు వేలం

గూడూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



గూడూరు ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన వాహనాల బహిరంగ వేలంలో ఏడు వాహనాలు అమ్ముడు పోయినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసి కార్యాలయ ప్రాంగణంలో ఉంచిన వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. కాగా ముందుగా ప్రకటించిన ప్రకారం బుధవారం కార్యాలయం ప్రాంగణంలో ఎక్సైజ్ సూపరిండెంట్ కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించగా 50 మంది వేలంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఏడు వాహనాలను బహిరంగ వేలం వేయడం ద్వారా ప్రభుత్వానికి జిఎస్‌టితో కలిసి రూ.3.97 లక్షల ఆదాయం సమకూరినట్లు సిఐ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో బహిరంగ వేలం నిర్వహించడానికి సహకరించిన వారందరికీ సిఐ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇటుక బట్టి కార్మికుల వేతనాలను పెంచాలి

నర్సంపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మట్టిలో పుట్టి మట్టిలో పెరిగిన మట్టి మనుషులు వారు ఇటుక బట్టీ కార్మికులకు చలికి ఎండలకు తట్టుకొని శ్రమచేసి శ్రమజీవులు వారు అలాంటి వారికి వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి కుమార్ అన్నారు. గత 15 రోజుల క్రితం ఇటుకబట్టి యజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇస్తే యజమాన్యాలు నేటి వరకు కూడా స్పందించడం లేదన్నారు. వెంటనే కార్మికుల సమస్యలను యాజమాన్యాలు పట్టించుకొని రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రిక్స్ యూనియన్ నాయకులు కొమురయ్య, నర్సయ్య, ఐలయ్య, రమేషన, సురేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి అసాంఘీక మాటలపై చర్యలు తప్పవు

## ప్రజలు రేవంత్‌రెడ్డిని తరిమికొడుతారు

## రేవంత్ మాటలు పార్టీపరమైనవా? వ్యక్తిగతమా? చెప్పాలి

## మండిపడ్డ ఎమ్మెల్యేలు పెద్ది, ఆరూరి, చల్లా, గండ్ర, నన్నపునేని



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పాదయాత్రలో ప్రజల స్పందన కరువైన తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రచారం కోసం ప్రగతి భవన్ మీద నక్సలైట్లు గ్రెనైడ్లు వేయాలని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని, ఇలాంటి అసాంఘీక మాటలపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని, ప్రజలు తరిమికొడుతారని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపనేని నరేందర్‌లు హెచ్చరించారు. ములుగులో పాదయాత్ర మొదలు పెట్టిన రేవంత్‌రెడ్డి ప్రజల నుంచి స్పందన లేక, నర్సంపేటలో జనం తిరబడితే వాహనంలో ఎక్కి పారిపోయి ప్రగతి భవన్‌పై నక్సలైట్లు గ్రైనేడ్లు వేయాలని మహబూబాబాద్‌లో మాట్లాడడంపై నేడు అసెంబ్లీలోని బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశం పెట్టి మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్రంగా ఖండించారు. వెంటనే క్షమాపణలు చెప్పకపోతే తగిన పరిణామాలుంటాయన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీ సమర్ధిస్తుందా? వ్యతిరేకిస్తుందా? ఆ పార్టీ సీనియర్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మాటలు పార్టీపరమైనవి అయితే ఒక విధానంలో, వ్యక్తిగతమైనవి అయితో మరొక విధానంలో వ్యవహరించాల్సి వస్తుందన్నారు. నక్సలైనట్లను నిషేదించిన కాంగ్రెస్ పార్టీ విధానాన్ని రేవంత్‌రెడ్డి ఈ మాటలతో వ్యతిరేకిస్తున్నారా స్పష్టం చేయాలన్నారు. గాంధేయవాదంతో వ్యవహరించే కాంగ్రెస్ నేడు తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గాడ్సే విధానంలో వెళ్తుందన్నారు. పిసిసి అధ్యక్షుడు ఆ పార్టీని సర్వనాశనం చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డిని పిసిసి అధ్యక్షుడుగా పెట్టుకోవడమే కాంగ్రెస్‌కు ముప్పు అన్నారు. ఆయనకు ఎక్కడ అడుగు పెడితే అక్కడ ఖతమన్నారు. బిజెపిలో ఉంటే అక్కడ పార్టీ లేవలేదు. తెరాస పార్టీలో ఉన్నప్పుడు ఉద్యమం లేవలేదు. బయటకు వెళ్లగానే ఉద్యమం ఊపందుకుంది. టిడిపికి వచ్చి దానిని నాశనం చేశాడన్నారు. రేవంత్‌రెడ్డిని ఐటెం సాంగ్‌గా చూస్తారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేసింది రేవంత్‌రెడ్డే అన్నారు.

# సెయింట్ మెరీస్ స్కూల్‌లో కలర్స్‌డే సంబరాలు

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 08:

హసన్‌నర్తి మండలం 66వ డివిజన్ లోని సెయింట్ మెరీస్ హైస్కూల్‌లో బుధవారం కలర్స్ డే సంబరాలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రకృతిలోని రంగులను మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగ పడుతాయో వాటి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వివిద పాటల రూపంలో, నాటకాల రూపంలో ప్రదర్శించారు. కొంత మంది విధ్యార్తులు ఇంధ్రదపుస్సులోని ఏడు రంగులను ప్రదర్శిస్తూ అలాంటి వస్త్రాలను ధరించి కనులకు విందుగా నిలిచారు. అనంతరం పాఠశాల ఆవరణలో బెలూన్లతో అందంగా అలంకరించి విద్యార్థుల నైపుణ్యాన్ని నిరూపించు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు మానసికంగా ఆటపాలతో పోటీతత్వం అలవాటు చేసుకుంటారని అన్నారు. ఇంధ్రధనుస్సులోని రంగలు మాదిరిగానే మనిషి జీవితంలో ఒడిదుడుకులు ఉటాయని కష్టం అయినా నష్టం అయినా వాటిని అలవరుచుకుని మందుకు వల్లాలని సూచంచారు. విద్యార్థులు చదువు జ్ఞానం భవిష్యత్తులో జీవితాన్ని ఎలా చక్కదిద్దుకోవాలని తెలిపారు. కలర్‌డే ప్రోగ్రాంకు మూడు రోజులుగా విద్యార్థులను తీర్చిదిద్దిన విజయ రాణి, ప్రియాంక, రవి నాయర్, అంజద్, సతీష్, లను ప్రత్యేకంగా అభనందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గద్దం వెంకటేశ్వర్లు, బధ్రీనాథ్ రెడ్డి, సదానందం తదితరులు నాల్గొన్నారు.






# మల్లికుదుర్ల గ్రామాన్ని సందర్శించిన డిపివో



వేలేరు,ఫిబ్రవరి08,ప్రభాతవార్త

మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో డిపివో జగదీశ్వర్ బుధవారం పర్యటించారు. పల్లెప్రగతి కార్యక్రమం తనిఖీలో భాగంగా నర్సరీ, వైకుంఠదామం, పల్లెప్రగతివనం, పల్లెసెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించారు. అలాగే గ్రామ పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో విమల, కార్యదర్శి వెంకటేష్ ఉన్నారు.

# హైదరాబాద్‌లో ధర్నాకు బయలు దేరిన మహిళలు

## జెండా ఊపి ప్రారంభించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు జక్కు రాజు



కమలాపూర్,ప్రభాతవార్త

మండల కేంద్రంలో సుమారు 40మంది మహిళలు హైదరాబాద్‌లో జరగనున్న మద్యాహ్న భోజనం కార్మికుల ధర్నాకు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్బంగా దర్నాకు బయలుదేరిన వాహనలను సిఐటియు జిల్లా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షులు ధర్మల రామూర్తి, సిపిఐ పార్టీ మండల నాయకులు కొలుగూరి బాలరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ

మామునూర్,ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన కొము ్మ చంద్రయ్య(48)ఆర్ధిక ఇబ్బందులతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్తానిక నాయకులు ఈదురు విక్టర్‌తో పాటు పలువురు సంఘటన స్ధలానికి చేరుకొని మృతిడి పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్ధిక సహాయం అందించారు.

పరామర్శలో డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స ్పందనగౌడ్ తదితరులు ఉన్నారు.



## సమాచార హక్కు ప్రజామిత్ర

# సహాయక కేంద్రం ప్రారంభం

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 08

సమాచార హక్కు వికాస సమితి వరంగల్ జిల్లా ప్రజామిత్ర సలహా కేంద్రం కార్యాలయాన్ని నగరంలోని కరీమాబాద్‌లో బుధవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా చైతన్యం కోసం సరైన సమయంలో నిర్ణయాలకోసం ప్రభుత్వంలో న్యాయమైన మార్గాలకోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రజామిత్ర సహాయ కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సలహాలు అందివ్వడానికి కార్యాలయంలో ఎప్పుడూ అందుభాటులో ఉంటామని అన్నారు. సామాన్య ప్రజానీకం చట్టాలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని తమ సమస్యలను స్వయంగా పరిష్కరిచుకునేలా అభివృద్ధి చేందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గుటోజు వేణు, బుదారపు సాంబయ్య, పుప్పాల శ్రీనివాస్, పోరండ్ల శ్రీధర్, కండకట్ల కృష్ణ, ఎ,కావ్య, ఎస్.ప్రభ, డి.ప్రవీణ్, వి.శ్రీకాంత్, టి.బాబు, కె.సరస్వతి, ఎన్.హైమ, ఎ.రాజమణి, బనగాని వెంకటేశ్, సిహెచ్.రమేశ్, చిదిరాల ముఖేశ్ కుమార్, అలువాల స్వప్న, కొయ్యల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధలిత హక్కుల పోరాట సమితి

# జిల్లా కోకన్వీనర్‌గా నిమ్మల మనోహర్

ఎల్కతుర్తి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని గోపాల్ పూర్ గ్రామానకి చెందిన నిమ్మల మనోహర్‌ను జిల్లా కోకన్వీనర్‌గా నియమించినట్లు జిల్లా ఇంచార్జి మధ్యల ఎల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిమ్మల మనోహర్ మాట్లాడుతూ తాను పార్టీలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవకాశానిన ఇచ్చిందని ధళితుల కోసం శక్తి వంచన లేకుండా ధళితుల అభివృద్ధికోసం కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మునిగాల భిక్షపతి ఎల్కతుర్తి మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, మర్రి శ్రీనివాస్ జిల్లా రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# బాలామృతం లబ్దిదారులకు సకాలంలో అందివ్వాలి

## ఐసిడిఎస్ ఉర్సు సెక్టార్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి

వరంగల్ ప్రబాతవార్త ఫిభ్రవరి 08:

జాతీయ పోషకాహార సంస్థ (ఎన్.ఐ.ఎన్) వారి సంకేతిక సహకారంతో అంగన్వాడి కేంద్రాల్లో 7నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు అందించాల్సిన బాలామృతాన్ని లబ్దిదారులకు సకాలంలో అందేలా చూడాలని ఐసిడిఎస్ వరంగల్ ఉర్సు సెక్టార్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. బుధవారం 32వ డివిజన్‌లోని విమ్స్ కాలేజి, ఎస్ఆర్ఆర్ తోట..2, భీరన్నకుంట, అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనికీ చేశారు. బాలామృతం స్వచ్ఛమైన గోధుమ పిండి, వేయించిన శనగపప్పు, పంచదార, రిఫైండ్ ఆయిల్, పాలపొడి, కాల్షియం, ఐరన్, విటమిన్..ఏ, బి1,బి2,సి ఫోలిక్ యాసిడ్ బి12 విటమిన్ జింక్ నియాసిస్ ఖనిజ లవణాలతో తయారు చేయబడిందని తెలిపారు. 7నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు వేడి నీళ్లలో ప్రతిరోజు వంద గ్రాములు కలిపి మూడు పూటలా అందివ్వాలని సూచించారు. ఎవరైనా దర్వినియోగం చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని బాలామృతం ఎడిగే పిల్లలకు శారీరకంగా ఉపయోగ పడుతుందని అంగన్‌వాడి నిర్వాహకులకు ఆదేశించారు.



# బాలకృష్ణ హత్య చేశాడని తల్లిదండ్రుల ఆరోపణ

**-మా కూతురును మాకు ప్రాణాలతో తెచ్చి ఇవ్వండని ఆక్రందన**
**-బాలకృష్ణ, అతని కుటుంబంపై, 306,498ఎ,3అండ్4 ఆక్ట్(డిపిఎ) కేసులు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

బాలకృష్ణ, అతని కుటుంబ సభ్యులపై పోలీసులు 306 498ఎ, 3అండ్4 ఆక్ట్(డిపిఏ) కేసు లను నమోదు చేశారు. అన్యోన్యంగా సాగు తున్న పచ్చని కాపురంలో చిచ్చు ఎలా చేలా రేగింది. వివరాల్లోకి వెళితే బాలకృష్ణ గతంలో కానిస్టేబుల్‌గా పని చేసేవాడు, తర్వాత సర్వీస్ కమిషన్ ఎగ్జామ్స్ రాసి నిర్మల్ కమిషనర్‌గా అపాయింట్ అయ్యాడు. తర్వాత గ్రేడ్ వన్ కమిషనర్‌గా పదోన్నతి పొంది మంచిర్యాల మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగు తున్నాడు. కమిషనర్‌గా పదొన్నతి పొందినప్పటి నుండి అదనపు కట్నం కోసం కుటుంబ సభ్యుల వేదింపులు మొదలయ్యాయి, ఐదు కోట్ల కట్నం కావాలని భర్త కూడ వేదించేవడని, నీకంటే అందమైన భార్య దొరుకుతుందని మానసికంగా, శారీరకంగా చాలా కాలంగా హింసిస్తున్నాడని



పండగలకి అత్తావా రింటికి వెళ్ళినప్పుడు కూడా కుటుంబ సభ్యులు వేధించే వారని తెలిపారు. ఇద్దరు పిల్లలు ఉండడంతో కాపురం పాడుచేసుకో వద్దని, వాళ్ళు మరుతారేమోనని మాకూతురికి చాలా విధాలుగా నచ్చ చెప్పుకున్నామని కానీ మా కూతురు ప్రాణాలకు ముప్పని తెలుసు కోలేకపో యామని వాళ్ళు వాపోయారు. పెళ్లి సమయం లోనే మూడెకరాల వ్యవసాయ భూమి ఇచ్చామని బంధువులు తెలిపారు.

**బాలకృష్ణను కఠినంగా శిక్షించాలి మృతురాలి అన్నయ్య...**

మా చెల్లిని చంపి ఆత్మహత్య చిత్రీక రిస్తున్నాడని, జ్యోతి అన్నయ్య ఆరోపించాడు. కుటుంబ సభ్యులను కూడా కఠినంగా శిక్షించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించకూడదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**పిల్లల పరిస్థితి అగమ్య గోచరం..**

ఒకపక్క తల్లి చనువు చాలించడం, మరొపక్క తండ్రి పోలీస్ కస్టడీలో, పిల్లల ఆలనా పాలనా ఎవరు పట్టించుకుంటారో ఎవరు సంరక్షిస్తారో వారి పరిస్థితి హృదయ విదారకంగా ఉంది ఆ పసి హృదయాలు జరిగిన సంఘటన గురించి తెలుసుకో లేకపోతున్నాయి అమ్మ ఉందనే భావ నలో ఉన్నారు. మంచి చదువు, హోదాలో ఉన్న బాలకృష్ణ ఇలాంటి తప్పుడు ఆలోచ నలకు పాల్ప డడం నమ్మ శక్యంగా లేకపోయినా తల్లి దండ్రులు, బంధు



వులు చేసే ఆరోపణలకు ఉత మిచ్చే, వాట్సప్ మెసేజ్‌లు, కాల్ రికార్డ్స్ పరిశీలిస్తే తప్ప ఆయన మనస్తత్వం ఏమిటో తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం


నస్పూర్, ప్రభాతవార్త




కోల్‌బెల్ట్ ప్రాంతంలోని మున్సిపాలిటీలలో ప్రజా సమస్యలపై సిపిఐ పోరాడుతుందే తప్ప తమ స్వార్థం కోసం సిపిఐ నాయకులు ఎటువంటి పనులు చేయరని సిపిఐ నాయకులు కలవేణి శంకర్ తెలిపారు. బుధవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయలను కలుషితం చేయమని తెలిపారు. నస్పూర్, క్యాతన్ పల్లి, బెల్లంపల్లిలోని మున్సిపాలిటీలల్లో ఎటువంటి స్వార్ధరాజకీయలు లేవన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో సింగరేణి సంస్థ, ప్రభుత్వం మౌళిక సదుపాయలు కల్పించాలని, నెషనల్ హైవే బాధితులకు అండగా ఉంటామని, సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు పర్చాలని తెలిపారు. మున్సిపాలిటీలో జరుగుతున్న వర్గ పోరుతో మాకు సంబంధం లేదని ప్రజా సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో ఎప్పటికప్పుడు మావాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మేకల దాసు, చంద్రశేఖర్, లీడర్లు మొగిలి లక్ష్మణ్, మల్లయ్య, లింగం రవి, రవిందర్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం దగ్గర గౌరవ వేతనాలు వెయ్యి నుంచి రూ.3వేలకు పెంచడంతో పాఠశాల కేంద్రాలలో వంట చేసే వర్కర్స్ ఆనందంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతేకాకుండా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా వెయ్యి రూపాయల వేతనం మీద పని చేశామని, సీఎం కేసీఆర్ పుణ్యమా అని ఇప్పుడు రూ.3వేలు వరకు పెంచడం జరిగిందని ఆనంద వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

జన్నారం, ప్రభాతవార్త



తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళకు రోడ్డు ప్రమాదంలో గాయా లయ్యాయి. వివరాల్లోకి వేళ్తే ద్విచక్ర వాహనంపై వస్తుండగా మహ్మ దాబాద్, చింతగుడెం మద్యన రోడ్డుపై ఉన్న స్పీడు బ్రేకర్ వద్ద అదుపు తప్పి వాహనంపై నుండి మహిళ లక్ష్మీ కింద పడిపోవడంతో తలకు, ముఖానికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే మహిళను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ వద్ద ఎలాంటి సూచిక బోర్డు లేకపోవడంతో ప్రమాదం జరిగిందని ఇప్పటికైనా స్పీడ్ బ్రేకర్ వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## అర్హులైన లబ్దిదారులకు రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

మంచిర్యాల, ప్రభాతవార్త



పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తూ వారికి నీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులకు కేటాయించడం జరుగుతందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇండ్ల పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, రహదారులు-భవనల శాఖ ఈఈ.రాముతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు గూడు కొరకు ఇండ్లను అందించడం కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలోని అర్హులైన లబ్దిదారులకు 30 ఇండ్లను అందించడం జరిగిందని తెలిపారు. ఇంకా 330 ఇండ్లు పంపిణీ కొరకు సిద్దం చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త



## ఎస్సీ వర్గీకరణకై పోరు

నస్పూర్, ప్రభాతవార్త




ఎస్సీ వర్గీకరణకై పోరాటం కొనసాగిస్తామని మాదిగ హక్కుల దండోరా (ఎం.హెచ్.డి) రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ తెలిపారు. బుధవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మాదిగ వ్యతిరేక విధానలపై పోరాడుతామని అందుకే బూత్ స్థాయిలోనే మాదిగలకు పోరాట స్ఫూర్తి నింపడానికి కమిటీలు వేస్తున్నామని తెలిపారు. నస్పూర్ మున్సిపాలిటీ మాదిగ హక్కుల దండోరా కన్వీనర్‌గా అట్కపురం సమ్మయ్యను నియమించామని మార్చి 10లోపు అన్ని వార్డుల కన్వీనర్లను ఎంపిక చేసి సమావేశంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి రమేష్ మాదిగ, కొండ్ర ఉదయ్ మాదిగ, అట్కపురం బాపు, లావణ్య మాదిగ, వెంకటేష్, సురేష్, రాజేష్, లక్ష్మణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టర్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నస్పూర్, ప్రభాతవార్త



జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్మితమవుతున్న సమీకృత కలెక్టర్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టర్ భవన నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్తలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, రహదారులు-భవనాల శాఖ ఈఈ.రాముతో కలిసి సందర్శించి కలెక్టర్ చాంబర్, వివిధ శాఖల గదులు, కారిడార్, కార్యాలయ ఆవరణ, నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సేవలను ఒకే చోట లభించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణలలో భాగంగా జిల్లాలో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా ప్రధాన కార్యాలయాలను కలెక్టరేట్ సముదాయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవడంతో పాటు వేగంగా అందుతాయని తెలిపారు. భవన సముదాయంలో ప్రతి శాఖ కొరకు గదులను కేటాయించడం జరిగిందని, వివిధ రకాల సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల కొరకు అవసరమైన త్రాగునీరు, కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఆహ్లాదకరమైన వాతావరణం కొరకు కార్యాలయ ఆవరణలో మొక్కలు పెంచడం జరుగుతుందని తెలిపారు. భవన సముదాయ నిర్మాణంలో విద్యుత్ సరఫరా, ఇతర అంతర్గత పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ వాగులోంచి అక్రమంగా ఇసుక రవాణా

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని స్వర్ణ వాగు పరివాహక ప్రాంతాలైన వంజర్, బోరిగాం, గొడిసెర అలూరు గ్రామ శివారులో అందినకాడికి ఇసుకను తోడేసుకెళ్తున్న ఇసుక మాఫియాకు శ్రీకారం చుట్టారు. కాసులు కురిపిస్తున్న ఇసుక దందాకు అక్రమార్కులు తెరలేపి రాత్రింబవళ్లు తేడా లేకుండా తమ కళ్లముందునుంచి టిప్పర్లు, ఇసుక ట్రాక్టర్లు తరలివెళ్తున్నా పట్టుకునేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సాహసించలేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అడిగేవారు ఆపేవారు లేక ఇసుకాసురులకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని మండల ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 10 రోజుల నుంచి అక్రమార్కులు మండలానికి అనుకుని ఉన్న స్వర్ణ వాగు పరివాహక ప్రాంతాల్లో వందల సంఖ్యలో ట్రాక్టర్ల సహాయంతో వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తు కాసులు కూడబెట్టుకుంటున్నారు. పగలు ట్రాక్టర్లు, రాత్రి 12 దాటితే ఇసుక టిప్పర్ల మోత అనిచెప్పవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇసుకాసురులు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అక్రమార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. ఇళ్లు నిర్మించుకునే



సామాన్యుడికి ఇసుక దొరుకుతుంతో లేదో కాని కాంట్రాక్టర్లు చేపట్టే పనులకు క్షణల్లో ఇసుక చేరుతుందనడంలో అతిశయోక్తి కాదు. ఇప్పటికే మండలంలో అలూర్ వాగు నుంచి ఇసుకను తరలిస్తూ వాగుల ఆనవాల్లు లేకుండా చేసిన ఇసుకాసురులు ఇసుకను తోడేస్తున్నారు. ఇసుక వ్యాపారంలో మండలంలో కొందరు అధికారులు, నాయకుల హస్తం ఉండడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు, నాయకుల అండదండలతో ఇసుకాసురులు సారంగాపూర్ మండలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నామంటూ కొత్తగా నిర్మిస్తున్న గృహాలకు విచ్చల విడిగా అమ్ముతూ ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తూ రోజుకు లక్షలు గడిస్తున్నారు. అనుమతులకు పాతరేసి సాగుతున్న ఈ వ్యవహారాన్ని ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయం. ఓవర్‌లోడ్‌తో టిప్పర్లను, ట్రాక్టర్లను నింపుకుని అర్ధరాత్రి తరలిస్తున్నారు. నంబరుప్లేట్లు లేని టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. అధికారులు అనుమతులిచ్చిన వాహనాలకు నంబర్‌ప్లేట్లు ఉండవు. ఈ విష యంలో ఎలా అనుమతి ఇస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. ద్విచక్ర వాహనానికి నంబర్‌ప్లేట్ లేకుంటేనే పోలీసులు ఆపి జరిమానా విధిస్తారు. కార్డెన్‌సెర్చ్ నిర్వహించిన సమయంలోనూ రిజిస్ట్రేషన్ లేని వాహనాలుంటే వాటిని అక్కడికక్కడే సీజ్ చేస్తారు. కానీ నంబర్‌ప్లేట్లు కూడా లేని టిప్పర్లు, ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తుంటే కనీసం మందలించే నాథుడే లేడని మండల ప్రజలు సంబంధిత అధికారులపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాపై స్పందించకుంటే వాగులు కనుమరుగైపోయి భూగర్భజలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకోవాల్సిన బాధ్యత మాత్రం సంబంధిత అధికారుల మీదే ఉందని మండల ప్రజలు అంటున్నారు. స్వర్ణవాగు నుంచి అక్రమంగా తరలించే ఇసుక రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## నిషేధిత గుడుంబా పట్టివేత

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



లక్ష్మణచాంద మండలం వడ్డెపల్లి గ్రామ శివారులోని పంటపొలాల్లో ఎక్సైజ్ ఎస్సై రాయ బారపు రవికుమార్ ఆధ్వ ర్యంలో తనిఖీలు నిర్వ హించగా నిషేధిత గుడుంబా పట్టుబడింది. దీనిని పట్టుబడిన స్థలంలోనే ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా తయారుచేసిన, అమ్మినట్లు రవాణాచేసినట్లు తెలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎవరైనా గంజాయి సాగుచేసినట్లుగాని, అమ్మినట్లు గాని తెలిస్తే సెల్ 9440902714 కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో ఉన్న 400 లీటర్ల బెల్లం పానకం కనుగొని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైతోపాటు సిబ్బంది నరేంధర్, గౌతం , రవీంధర్, రాజశేఖర్, కల్పనలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



మహాశివరాత్రిని పురస్కరించుకుని నిర్మల్ నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. నిర్మల్ నుంచి వేములవాడ కదిలి, పాపహరేశ్వర ఆలయం, బూర్గుపల్లి, శ్రీరాంసాగర్, కుంటాల, కాల్వ ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. నిర్మల్ ప్రయాణ ప్రాంగణంలో ఖానాపూర్ స్టాప్ వద్ద జాతర ప్రత్యేక బస్సుల శిభిరం ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


## ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలి

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

జిల్లాలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థల వారికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ 2022-2023 సంవత్సరానికి మంజూరు కోసం ప్రతిపాదనలు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఉట్నూర్ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 12లోగా నమోదు చేయాలని తెలిపారు. ఆసక్తి గల ప్రభుత్వేతర సంస్థ, స్వచ్ఛంద సంస్థలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగలరని కోరారు.

## తాగునీటి సమస్యపై మున్సిపల్ కమీషనర్‌కు వినతి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కస్బా సునార్ గల్లీ, చింత కుంట వాడలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని బుధ వారం రోజు కాలనీ వాసులు మున్సిపల్ కమీష నర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని, ముందస్తు పరిష్కార మార్గాలు చూపాలని విన్నవించారు. దీంతోపాటు మందుల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందులో కొండాజి శ్రీనివాస్, కొండాజి శ్రావణ్, సత్యనారాయణ, రమేష్, నరేంధర్ తదితరులు ఉన్నారు.

## పంటలకు నీరందించాలని రైతుల ఆందోళన

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



రైతులు పండించే పంటలకు నీరంతరంగా సాగునీరందించాలని బుధవారం రోజు సారంగాపూర్ మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులు ఆందోళన చేశారు. వంజర్ గ్రామం, మలక్‌చించోలిలోని 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. విద్యుత్ కోతలను ఆపి పంటలను కాపాడాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలో ఈయేడు యాసంగిలో రైతులు అధికశాతం మొక్కజొన్న పంటను వేశారు. రెండుమూడు సార్లు పంటకు నీరందిస్తే తప్పా పంట చేతికి వచ్చే అవకాశం ఉంటుందని, ఈ సమయంలో కరెంటు కోతలు విధిస్తే పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెబుతున్నారే తప్పా ఆచరణలో పెట్టడం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నిరంతర విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# నిర్మల్ వార్త



## బాసర మండల మున్నూరుకాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



బాసర మండల మున్నూరుకాపు సంఘ భవనంలో సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అంతగిరి రాజన్న ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముధోల్ తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రోల్ల రమేష్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు ఏర్పాటుచేస్తూ అందరూ కలుస్తూ సంఘం అభివృద్ధి దిశగా ముందుకెళ్దామని అన్నారు. మండల సంఘం ప్రధాన కార్యదర్శి జంగం రమేష్, ఉపాధ్యక్షులు రావుల భోజన్న, కోశాధికారి భైరిశెట్టి సంజీవ్, దేవెంధర్, సభ్యులు శ్రీనివాస్, బాసర సంఘం అధ్యక్షులు నాగరాజు, కోశాధికారి కొట్టె చిన్న ఎల్లప్ప, సభ్యులు మల్కన్న, బలగం కిశోర్, సాయన్న,ఆర్.విఠల్, బాసర మండలంలోని అన్ని గ్రామాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు టీఎల్ఎం కిట్లు పంపిణీ

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండల కేంద్రంలోని భవిత విలీన విద్యావనరుల కేంద్రంలో ఎల్ఐఇపిఐడి సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బుధవారం మండల అధికారులు టిఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు. భవిత విలీన విద్యావనరుల కేంద్రం ద్వారా అందించే సేవలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యామ్‌సుందర్, ఎంపిడివో సురేష్‌బాబు, ఎంఈవో మైసాజీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మండల కో ఆప్షన్ సభ్యులు మక్దుం ఖాలీద్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఫిజియో థెరపిస్ట్ డా.శ్రీనివాస్, గ్రామీణ వైద్యుల ముధోల్ మండల అధ్యక్షుడు డా.ఛాతరాజు దుర్గాప్రసాద్, భవిత కేంద్రం ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, స్నేహలత, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోకు సన్మానం

*ముధోల్, ప్రభాతవార్త :*



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ఎంఈవోగా అవార్డు అందుకున్న ముధోల్ మండల ఎంఈవో మైసాజీని బుధవారం రోజు ముధోల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఎంఈవోగా అవార్డు అందుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, పాత్రికేయులు ఎన్.మల్లేష్ యాదవ్, రాహుల్, విజయ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన సాకటి దశరథ్

నేరడిగొండ, ప్రభాతవార్త:
మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి గ్రామంలోని గురు సాహెబ్ మందిర అభివృద్ధి కోసం విరాళం అందించారు. మునుముందు కూడా ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారితో పాటు మండల ప్రధాన కార్యదర్శి సోలంకి ప్రశాంత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపెల్లి రాములు, పట్టణ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బక్రే శేఖర్, సబ్లే సంతోష్, సోలంకి అజయ్, శ్రీకాంత్, సర్పంచ్ కరుణ్‌సింగ్, మదన్, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

## డీపీఆర్ఓ తీరుపై జర్నలిస్టుల నిరసన

### -క్షమాపణ చెప్పాలని టీయూడబ్ల్యూజే డిమాండ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) ఎన్. భీమ్‌కుమార్ జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ కొత్త కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిని కలెక్టర్ సందర్శిస్తున్నారని కవరేజ్ కోసం రావాలని డీపీఆర్ఓ సమాచారమివ్వగా కెమెరామెన్లు జర్నలిస్టులు అక్కడికి చేరుకున్నారు. రిమ్స్‌లో కలెక్టర్ ఫోటోలు తీస్తున్న సమస్తే తెలంగాణ స్టాఫ్ కెమెరామెన్ రాజ్ కిరణ్ కెమెరాను డీపీఆర్ఓ లాక్కోవడమే కాక దురుసుగా ప్రవర్తించిన తీరును టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ఆదిలాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. డీపీఆర్ఓ తీరును నిరసిస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడమే కాగా అతనిపై చర్య తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా డీపీఆర్ఓ అనుసరిస్తున్న వ్యవహార శైలిని కలెక్టర్ ముందు ఫిర్యాదు చేయడం జరిగింది. డీపీఆర్ఓ బేషరత్తుగా కెమెరామెన్‌లకు క్షమాపన చెప్పాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని యూనియన్ నాయకులు కోరారు. అనంతరం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బేత రమేశ్, జర్నలిస్టు ప్రతినిధులు రఘునాథన, అంజయ్య, సుధాకర్; దత్త్రాత్రి, పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

తుర్క పల్లి, ప్రభాతవార్త :
తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన దొంకెన భిక్షపతి రూ.30వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జడ్పీవైస్‌చైర్మన్ బిక్కు నాయక్, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంకెని మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల కో.ఆప్షన్ మెంబర్ రహతమ్ షరీఫ్, మండల మహిళా అధ్యక్షురాలు గోనే శోభ, గ్రామశాఖ అధ్యక్షులు గోనే జహంగీర్, మాజీ సర్పంచ్‌లు సింగం వెంకటేషం, ధర్మారపు యాదగిరి, వార్డునెంబర్‌లు గోధుమకుంట రాములు, తోట సుజాతమల్లేం, బిఆర్ఎస్ గ్రామయూత్ అధ్యక్షులు బండారు శ్రీశైలం, గ్రామ ఎస్సీ సెల్ విభాగం తూటీ స్వామి, గ్రామ రైతు విభాగ అధ్యక్షులు ముత్యాల కృష్ణమూర్తి, గోధుమ కుంట నర్సి ంహులు, గ్రామ కో.ఆప్షన్ నెంబర్ ఎం.డీ ఉమర్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు ఆత్మరక్షణ కళలో మెలకువలు సాధించాలి

తంగళపల్లి, ప్రభాతవార్త :



విద్యార్థినులు ఆత్మరక్షణ కళలో మెలకువలు సాధించాలని తంగళపల్లి మండలం జిల్లెల్ల జడ్పీహెచ్ఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎండీ షహబుద్దీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కుంగ్ ఫూ మాస్టర్ ఒడ్నాల శ్రీనివాస్ పాల్గొని విద్యార్థినులకు కుంగ్‌ఫూ శిక్షణ తరగతులు ప్రారంభించారు. బాలబాలికలు క్రమం తప్పకుండా శిక్షణలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, సతీష్, లక్ష్మారెడ్డి, రమేష్, రేణుక, నీరజ, మమత, సాయి ప్రణీత్, సంతోష్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నిక్షయ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాజన్న సిరిసిల్ల జిల్లాశాఖ వారిచే 20 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు నాలుగవ విడత అదనపు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రజిత మాట్లాడుతూ నాలుగు నెలల నుండి నిరవదికంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుడ్ల రవి, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బొడ్డు నారాయణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ వేణు కుమార్, కోశాధికారి శివప్రసాద్, కార్యదర్శి శివప్రసాద్, సభ్యులు రాపల్లి ఆనందం, మంతెన సతీష్, టీవీ సూపర్‌వైజర్ రాజు, పిహెచ్‌సి సింబ  ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ, ప్రభాతవార్త :



కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఉలిపే మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని నాతాళ్లగూడెంలో మండలంలోని వర్కటపెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో కంటి వెలుగు శిభిరంను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ .. కంటిదోషాలు ఉన్న రోగులు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం పేద ప్రజల సౌకర్యార్థం ఈకార్యక్రమాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొటోళ్ళ పార్వతమ్మ, మోటేనర్సి ంహా, ప్రవీణ్‌రెడ్డి, వైద్యులు స్వామి, స్వప్న, వైద్యసిబ్బంది సత్యవతి, రమణ, శ్రీనివాస్, శివ, శంకర్, వార్డు సభ్యుల, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## కోనేరు నిర్మాణం కోసం నిధులు

### -హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసిన జైనథ్ నాయకులు

జైనథ్, ప్రభాతవార్త:



జైనథ్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం ముందర కోనేరు నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే జోగురామన్న ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిశారు. అలాగే దేవాదాయ శాఖ కమిషనర్‌ను కూడా కలవడం జరిగింది. వారికి వీరిద్దరు కలిసి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, దేవాదాయ శాఖ చైర్మన్ వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ పి. గణేష్‌యాదవ్, నాయకులు గడ్డం జగదీశ్‌రెడ్డి, నూకల లక్ష్మన్నయాదవ్ తదితర నాయకులు పాల్గొని శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ప్రతిమను దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌కు అందించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం

### - ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో రెండోదశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అంధత్వ రహితతెలంగాణ రాష్ట్రంగా మార్చుడానికి చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలతో పాటు కంటి అద్దాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఎంపిటిసి రాజిరెడ్డి, బిఆర్ఎస్ యూత్ లీడర్ సంతోష్‌గౌడ్, తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు

వలిగొండ, ప్రభాతవార్త :




మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో విద్యా రంగానికి ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో నిధులు కేటా యించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన తెలిపే సంద ర్భంగా వారిని స్థన్నికపోలీదులు ముందస్తుగా అరెస్టు చేసి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వేముల నాగరాజు, పోలేపాకవిష్ణు, చింటూ, చంటి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు

మఠంపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఈనెల 6వ తేదిన మఠంపల్లి మండలకేంద్రంలోని దాబా వద్ద అదృశ్యమైన వ్యక్తి అదే దాబా వెనుక మురికి గుంతలో బుధవారం ఉదయం శవమై తేలాడు. వివరాలలోకి వెళితే ఆ ం ధ్రప్రదేశ్ రాష్ట్రం నర్సరావుపేట జిల్లా దాచేపల్లిమండలం సారంగపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన గల్లా నతానియేల్ (26) తన స్నేహితులతో కలిసి 6వ తేదీన మట్టపల్లి బ్రిడ్జి మీదుగా మఠంపల్లికి వచా ్చరు. మఠంపల్లి వద్ద రాత్రి 10గంటల సమయంలో తనతో వచ్చిన వారు వెళ్లిపోగా దాబా వద్ద అదృశ్యమయ్యాడు. తన కుమారుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో నతానియేల్ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు 7వ తేది మంగళవారం మఠంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం ఉదయం అదృశ్యమైన దాబా వెనుకభాగంలో మురికి గుంతలో శవమై కనిపించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, తల్లిదం డ్రులు తమ కుమారుడి వెంట వచ్చిన వారే హత్య చేసి మురుగు గుంతలో పడేశారని పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. పోలీసులు మృతదేహా న్ని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు. పోస్టుమార్టమ్ నివేదిక అనంతరం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# నడి రోడ్డుపై వీరంగం వేసిన వారికి శిక్ష ఖరారు

దామరచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తప్ప తాగి నడిరోడ్డుపై నానా హంగామా చేసి ప్రయాణీకులను, గ్రామస్తులను ఇబ్బందులపాలు చేసిన ఆకతాయిలకు బుధవారం శిక్షలు ఖరారుచేస్తూ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.మాధవి తీర్పు వెలువరించారని కోర్టు కానిస్టేబుల్ ఎల్.జానకిరాములు తెలిపారు. మండలంలోని బొత్తలపాలెం చెందిన రమావత్ రాథోడ్, మాళోతు రమే ష్, అడావత్ రవి, ధరావత్ వినోద్‌లు 2017లో నార ్కట్‌పల్లి -అద్దంకి రహదారిపై నానా యాగీ చేస్తూ వాహనా లను నిలిపివేసి ప్రజలను ఇబ ్బందులకు గురిచేయడంతో అప్పటి ఎస్ఐ రామన్‌గౌడ్ నిందితులను అదపులోకి తీసు కొని కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసులో వాదోపవాదాల అనంతరం నిందితులు ఒక్కొక్కరికి రూ.3వేల జరిమానా, లేని పక్షంలో ఒక నెల సాధారణ జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. చిన్న కేసు అయినప్పటికీ సాక్ష్యాధారాలను బలంగా నిరూపించడంలో చొరవ చూపిన కోర్టు కానిస్టేబుల్ జానకిరాములును ఎస్ఐ రవికుమార్, సిబ్బంది అభినందించారు.

# తొండలో కంటి వెలుగు విజయవంతం

తిరుమలగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయితీలో కంటి వెలుగు కార్య క్రమం విజయవంతంగా పూర్తయిందని ఆ గ్రామ సర్పంచ్ నెమరుగొమ్ముల శాతవాహనరావు అన్నారు. గ్రామంలో మొత్తం ఓపి 1680 మందిని పరిశీలించగా 412 రీడింగ్ గ్లాసులు ఇచ్చామన్నారు. 300 ప్రిస్క్రిప్షన్ గ్లాసులు ఇవ ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్నేహలత, మెడికల్ ఆఫీసర్ వందన, కంటి వెలుగు ఆఫీసర్ సమతారాణి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, ఏఎన్ఎం లలిత, రజిత, మాధవి, ఎల్లయ్య, ఆశాలు తదితరులు పాల్గొనా ్నరు.

# బైక్ దొంగలకు జైలు శిక్ష

తిప్పర్తి,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మోటార్‌సైకిల్ దొంగతనాలకు పాల్పడిన పలువురికి ప్రత్యేక మొబైల్ కోర్టు జడ్జి కీర్తి చంద్రికారెడ్డి 3నెలల సాధారణ జైలు శిక్ష విధించారు. ఈ కేసు విచారణ అధికారిగా ఎం.సత్యనారాయణ, వాస ప్రవీణ్‌కుమార్ ,కోర్టు కానిస్టేబుల్ ఒర్సు సైదులు వ్యవహరించారు. జైలు శిక్ష పడినవారిలో జంగం ప్రశాంత్‌గౌడ్(28),షేక్ ఫయాజ్(28),చాపల సజీవ్(25)లు ఉన్నారు.

# ప్రజా పోరాటాలు నిర్వహించడంలో సిపిఎం పార్టీ ముందుంటుంది

తిరుమలగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రజా సమస్యలను గుర్తించి వాటి సాధన కోసం పోరాటం చేయడంలో సిపిఎం పార్టీ ముందుంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం తిరుమలగిరి మండలంలోని తాటి పాముల గ్రామంలో సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటా సిపిఎం కార్యక్రమా లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల వద్దకు తీసుకెళ్లి తెలుసుకొని వారి సమస్యల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించేంత వరకు సిపిఎం పోరాడుతుందన్నారు. రైతాంగ, ఉపాధి కూలీల, కార్మికుల, నిరుద్యోగ, అసంఘటితరంగ కార్మికుల సమస్య లన్నింటిపై సమగ్ర సర్వే చేసి సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముందు ధరా ్నలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామాలలో నిరు పేదలకు ఇండ్ల స్థలాలు, ఇం డ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, డబల్ బెడ్ రూంలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ప్రజా సమస్యలను గుర్తించి తుంగతుర్తి ప్రాంతంలో ఉన ్నటు వంటి సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్ ్టీ జిల్లా కమిటి సభ్యులు బండి వెంకటరెడ్డి,బుర్రా శ్రీనివాస్, తండాల శంకర్‌రెడ్డి,పులు సు సత్యం, మండల కార్యదర్శి జి.ఉప్పలయ్య, మండల నాయకులు లక్ష్మీ, యాదగిరి, సోమన్న, అ బ్రహం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గంలో ల్యాండ్, సాండ్ మాఫియా కొనసాగుతుంది

తిరుమలగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర ్గంలోని ల్యాండ్, సాండ్ మాఫియా కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ల్యాండ్, సాండ్ మాఫియా సాగుతుంద న్నారు. రోజు లక్షలాది రూపాయల ఇసుకను తరలిస్తున్నారని, అధికార, ప్రతిపక్షాలు ఏకమయ్యాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే రూ.1100 కోట్ల ధాన ్యం కుంభకోణం సాగిందని ఆయన తెలిపారు. తిరుమలగిరి మండలంలో గుండెపురి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుంభకోణంలో ఒక అధికార పార్టీ నాయకుడు ఉన్నారని ఆయన ఆరోపించారు. ఒక వ్యక్తి ఈ కుంభకోణంలో లక్షలాది రూపాయలకు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని ఆయన ఆ రోపించారు. నియోజకవర్గంలో అధికారపార్టీ, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కు అయా ్యరని ఆరోపించారు. ఈ పూటకు ప్రశ ్నించేది లేదన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్, అధికారపక్ష నాయకులు ఏకమై ఏ ఒక్కనాడు ప్రశ్నించలేదన్నారు. తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని మోత్కూరు రోడ్డులోగల భూ వివాదంలో అధికార, ప్రతిపక్షాలు కుమ్మక్కుయా ్యయని అన్నారు. తుంగతుర్తి నియో జ క వ ర్గ ం లో అడ్డగూడూరు, నాగారం, అర్వపల్లి మండలాల్లో రోజు వేలాది కొద్ది లారీల ఇసుక నడుస్తున్నా ఎవరు పెదవి విప్పడంలేదని అన్నారు. వీ ట ని న్ ం ట ి నీ క ీ నిదర్శనం అధికార, ప్రతిపక్షాలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఈనెల 10నుండి 20వ తేది వరకు బిజెపి సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్ ్జ కడియం రామచంద్రయ్య, సాయిబాబా, దీన్‌దయాల్, యాదగిరి, కొండా సోమయ్య, చంద్రశేఖర్, మహేందర్, మల్లయ ్య, బంగారుస్వామి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా ముసుగులో రౌడీలను పెంచి పోషిస్తున్న బిఎల్ఆర్

## - తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన దళిత సంఘాలు

దామరచర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలో సామాజిక సేవ ముసుగు వేసుకొని తన రాజకీయ లబ్ధి కోసం రౌడీలను, గుండా లను తయారు చేసు ్తన్నారంటూ బిసి,ఎస్సి,ఎస్టీ, మైనార్ ్టీ సంఘాల నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బధవారం దామరచర్లలో ఏరా ్పటు చేసిన ఐక ్య సంఘాల వేదికలో మాట్లాడుతూ మిర్యాలగూడ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న బి ఎల్ఆర్ ఎమ్మెల్యే సీటును ఆశిస్తూ పార్టీలో వర్గపోరుకు తెరలేపాడని టిఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నేనావత్ కిషన్ నాయక్ అనా ్నరు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ సమావేశంలో హరిజన, గిరిజన కులానికి చెందిన ఆడోతు నాగునాయ క్, మాలోతు శివ, ఆలంపల్లి వసంత్‌కుమార్‌లపై తన అనుచరులతో దాడి చేయించడం అన్యాయమన్నారు. విద్యా ర్థి దశ నుంచి జిల్లా అధ్యక్షులుగా ఎదిగిన కేతావత్ శంకర్‌నాయక్ ఎదుగుదలను జీర్ణించుకోలేక అంగబలంతో తన వెంట తిప్పుకునే వారితో దాడి చేయించడం ఎంత వరకు సబబని అన్నారు. నియోజకవర్గంలో గెలుపోటములు ని ర్ణయించేది ఎస్సీ ్, ఎస్టీ, బిసి కులాలే అని, వారి పట్ల అమానుషంగా ప్రవర్తించి ఓట్లకోసం ఏ మొఖం పెట్టుకొని వస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే తగిన గుణపాఠం చెపుతామన్నారు. ఈ కార్య క్రమంలో టిఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఆనంద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆలంపల్లి వసంత్‌కుమార్, చందాల శంభయ్య, శివచరణ్, సుధాకర్, కృష్ణ, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండించే పంట లాభం తెచ్చిపెట్టాలి రైతు ధనవంతుడు కావాలి

## జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:

ప్రత్యామ్నాయ పంట ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని జడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పతంజలి ఫుడ్స్ ఉద్యాన వన శాఖ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పండించే పంట లాభం తెచ్చిపెట్టాలని రైతు ధనవంతుడు కావాలి అనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పొదిలా నాగార్జున, ఉద్యాన వనశాఖ అధికారి జగన్, రవీందర్‌రెడ్డి, మాలిగి రెడ్డి, కృష్ణారెడ్డి, సైదిరెడ్డి, మామిడి శ్రీనివాస్, షేక్ లతీఫ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమయపాలన పాటించని అంగన్‌వాడీ కార్యకర్తలు



**- పర్యవేక్షించని సూపర్‌వైజర్**

**- ఇష్టారాజ్యంగా విధులు నిర్వహణ పై స్థానికుల ఆగ్రహం**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్‌లు సమయపాలన పాటించడం లేదని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలోని ఉదయం పది గంటల సమయంలో తల్లిదండ్రులు వెళ్లగా, అక్కడ కేవలం ఆయా మాత్రమే ఉండగా, కేవలం ఒకే చిన్నారి కేంద్రానికి వచ్చినప్పటికి, టీచర్ లేకపోవడంతో ఆరుబయటనే ఉన్నది. ఆయాను తల్లిదండ్రులు అడుగగా,అంగన్‌వాడీ టీచర్ పది గంటల ఆర గంట వరకు వస్తదని సమాధానం ఇవ్వడం విశేషం.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల పక్కన గల అంగన్‌వాడీ కేంద్రం సైతం అంగన్‌వాడీ టీచర్ 9.19 నిమిషాలు వచ్చి కేంద్రం తాళం తీయడం విశేషం. సూపర్‌వైజర్‌ల పర్యవేక్షణ లోపంతోనే అంగన్‌వాడీ టీచర్‌లు సమయపాలన పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై సూపర్‌వైజర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు. అంగన్‌వాడీ టీచర్‌లు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఐఏఎస్ గా పదోన్నతి పొందిన ప్రియాంకకర్ణన్‌కు మండల అభివృద్ధి అధికారుల సన్మానం



**మానకొండూర్, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, మానకొండూర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల అధికారి ప్రియాంకకర్ణన్ ఐఏఎస్ గా పదోన్నతి పొందిన సందర్భంగా కరీంనగర్ జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రియాంక కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు నీలగిరి దివ్యదర్శన్‌రావు, ప్రధానకార్యదర్శి ఎడబోయిన శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఈసీ సభ్యులు చింతల రవీందర్‌రెడ్డి, వివిధ మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని 46 వార్డు కౌన్సిలర్ ములస్తం లలిత తెలిపారు.జగిత్యాల పట్టణంలోని పురాణిపేట 46వ వార్డులో ఓంకార్ భవన్ నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ ములస్తం లలిత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేంధర్,వైద్యాధికారి నవనీత,ఇతర అధికారులు వేణు,రజిని,సబిత,నాగలక్ష్మి,ఎఈ అనిల్,రంజిత్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

మొదటి పేజీ తరువాయి...




**- జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి**

కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో బుధవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయిల్ ఫామ్ పంట సబ్సిడీ వివరాలు, అంతర పంటల గురించి ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట సాగు, లాభాలు, వాటి విశిష్టతపై వివరించారు. మొదటగా మొక్కలు నాటిన వారికి ఈ సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ వెంకటేష్, ఉప సర్పంచ్ లింగాల కుమార్, ఆర్ఎస్ఎస్ గ్రామ కో ఆర్డినేటర్ కొండిల్ల శ్రీనివాస్, ఎఓ ప్రమోద్ కుమార్, హెచ్ఓ శ్రీకాంత్, ఎఇవో అజ్మీరా సురేష్ నాయక్, యాదగిరి శ్రీనివాస్, తిరుమల ఆయిల్ కంపెనీ సీఈవో కేశు కల్యాణ్, జెకె పేపర్ మిల్ కంపెనీ సిబ్బంది దేవరాజ్, శివ కుమార్, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ స్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ కృషితోనే ఆత్మగౌరవ భవన నిర్మాణం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గాండ్ల తిలకుల దేవ తిలకుల సంక్షేమ సంఘం ఆత్మ గౌరవ భవన నిర్మాణం సిఎం కెసిఆర్ కృషితోనే జరుగుతుందని సంఘం రాష్ట్ర నాయకులు బిక్కు మల్ల రామచంద్ర రావు, లక్ష్మణ్, ఆమనగంటి సూర్య ప్రకాష్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేట వద్ద గాండ్ల తికుల దేవ తిలకులతోపాటు పలు బిసి కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు మంగళవారం మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌ల చేతుల మీదుగా భూమి పూజ చేసి ప్రారంభించి అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గాండ్ల తిలకుల దేవ తికులతోపాటు పలు బిసి కులాల సంఘాల అభివృద్ధికై సిఎం కెసిఆర్ పాటు పడుతున్నారని వారు ధన్యవాదాలు తెలిపారు. పూజా కార్యక్రమంలో కుల సంఘాల జిల్లా నాయకులు జక్కం సంపత్, వీర సుందర్, జక్కం మారుతి, లెక్కల నగేష్, కోసరి సురేష్, లెక్కల



విజయ్, సంగెం రవి, నగేష్, చందా చంద్రమోహన్, చందా సతీష్, నులిగొండ ప్రకాష్‌తోపాటు పలువురు పాల్గొన్నారని వారు తెలిపారు.

### నేడు మహాశివరాత్రి జాతర

# సమన్వయ సమావేశం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఉదయం 11 గంటలకు మహాశివరాత్రి జాతర సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనున్నట్లు తెలిపారు.

# విద్యుత్..కోతలు

మొదటి పేజీ తరువాయి...

ఇటీవల ఎప్పుడు కరెండు వస్తుందో .. ఎప్పుడు పోతుందో.. ఎప్పుడో ట్రిప్ అవుతుందో క్షేత్రస్థాయిలోని సిబ్బందికే సమాచారం లేకుండా పోతుండడంతో నిర్వాహకులు సైతం చేతులెత్తేయాల్సిన పరిస్థితి దాపురించింది. ఇటీవల విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో .. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో కొంతమంది వ్యవసాయ రైతులు పంపు సెట్ల వద్దనే జాగారాలు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటీవల వ్యవసాయ రంగానికి రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా వస్తుండడంతో వ్యవసాయ పంపు సెట్‌ల వద్ద నిద్రాహారాలు మాని పంట పొలాలకు నీళ్ళు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం వేళల్లో విద్యుత్ రంగానికి మరీ దారుణంగా సరఫరా జరుగుతుంది. అప్రకటిత విద్యుత్ కోతలతో చిరుపొట్టదశకు వచ్చిన పంటలు నీళ్ల లేక నోరులు తెరిచే ప్రమాదం దాపురించిందని వ్యవసాయ రైతాంగం గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు నిర్థిష్టమైన ప్రణాళిక ప్రకారం విద్యుత్‌ను సరఫరా చేసి వ్యవసాయ రైతంగానికి ఏ మేరకు బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.

## కలెక్టర్‌ను కలిసిన టిడిపి నాయకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాకు బదిలీపై వచ్చిన కలెక్టర్‌ను బుధవారం జగిత్యాల టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజన్న,ఎల్ శేఖర్,రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి,పట్టణ అధ్యక్షులు జున్ను మల్లయ్య,కోయ బాలకృష్ణలు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

### రోడ్డు ప్రమాదంలో

# యువకుని దుర్మరణం

**- మల్కపేట-ధర్మారంలో ఘటన -**

**బావుసాయిపేట వాసిగా గుర్తింపు**

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం మల్కపేట-ధర్మారం గ్రామాల మధ్య రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైయ్యాడు.బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బావుసాయిపేట గ్రామానికి చెందిన సిరిసిల్ల గణేశ్(35)అనే యువకుడు మృతి చెందాడు.అయితే సిరిసిల్ల వైపు నుంచి బావుసాయిపేటకు టీఎస్ 08 ఎఫ్‌వి 9871 నెంబర్ గల పల్సర్ బైక్ వెళ్లుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. కాగా ప్రమాదం పై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకోని, ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న స్థానికులు ఘటన స్థలానికి అధిక సంఖ్యలో చేరుకున్నారు.

